నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 29, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం





# బిజెపి గెలుపు... అభివృద్ధికి మలుపు

- ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వండి
- ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-** భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు ను జాతీయ పార్టీ ప్రకటించిన అనంతరం గురువారం మొట్టమొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు .ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ సుజాతనగర్ మండలం నాయకులగూడెం వద్ద ఆయనకు కార్యకర్తలతో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ ద్వారా నాయకులగూడెం నుండి చుంచుపల్లి మీదుగా కొత్తగూడెం, గణేష్ టెంపుల్, దుర్గా టాకీస్ మీదుగా జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. దారిపొడవునా వినోద్ రావు ప్రజలకు అభివాదం జేశారు.

2 లో..

# శ్రీరామనవమికి సర్వం సిద్ధం



- -అధికారులు బాధ్యతగా పనిచేయాలి.
- -ఎటువంటి చెడ్డ పేరు తేకుండ తమబాధ్యతలు నిర్వహించాలి
- -ఏప్రిల్ నెలలో జరగనున్న శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం
- -ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు.

2 లో..

# మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు అరెస్ట్



2 లో..

**కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 151 బెటాలియన్ సిఆర్పిఎఫ్, 204 బెటాలియన్ కోబ్రా పోలీసులు దుమ్ముగూడెం మండలం ములకనపల్లి అటవీ ప్రాంతంలో గురువారం నిర్వహించిన సంయుక్త కూంబింగ్ ఆపరేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ కిష్టారం ఎల్ ఓ ఎస్ డిప్యూటీ కమాండర్ పుట్టం మున్నా సన్నాల్, ఒక మావోయిస్టు కొరియర్ జాడి పెద్దబ్బాయి ను అరెస్టు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .



# మూడు పుల్లులు - ఆరు క్వార్టర్లు'



- -చర్లలో కుప్పలు తెప్పలుగా బెల్ట్ షాపులు
- -వైన్‌షాపులలోకావాల్సిన బ్రాండ్ దొరకని వైనం
- -మద్యం ప్రియుల జేబులకు చిల్లు
- -చూసీ చూడనట్టుగా వ్యవహారిస్తోన్న ఎక్సైజ్ శాఖ

3 లో..

# బిజెపి గెలుపు- అభివృద్ధికి మలుపు











ప్రచార రథం మీద ఉన్న వినోద్ రావు కు ప్రజలు అభినందన పూర్వకంగా అభిమానంతో చేతులు ఊపి ఆనందం తెలిపారు. బీజేపీ కార్యకర్తల నినాదాలతో జిల్లా కేంద్రం మార్మోగింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో జిల్లా అధ్యక్షులతో పాటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేవి రంగాకిరణ్ మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా వినోద్ రావును గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వినోద్ రావు మాట్లాడుతూ ఈ గడ్డ బిడ్డగా తాను 30 ఏళ్ల పాటు వ్యాపార, సాంకేతిక, సేవా రంగాల్లో గడించిన అనుభవంతో సేవ చేయాలన్న స్పష్టమైన విజన్ తో ఉన్నట్లు చెప్పారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఐ ఐ ఎం లలో విద్యాభ్యాసం చేసిన నిపుణులు, అనుభవజ్ఞుల తో విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తానని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఎన్ఎండీ సీ ఆధీనంలో ఉన్న 600 ఎకరాల స్థలంలో ఇండస్ట్రియల్ క్లస్టర్, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వంటివి తన అజెండాలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో సుమారు 12000 కోట్ల నిధులతో జాతీయ రహదారాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, గ్రామాలతో పాటు పట్టణాలలో ఎన్ ఆర్ జి ఎస్ నిధుల క్రింద సిసి రోడ్లు, సైడ్ కాలువలు , క్రీడా ప్రాంగణాలు, వివిధ రకాల సంక్షేమ పథకాలకు భారీ ఎత్తున నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చిందని అన్నారు. ఈసారి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే మరిన్ని నిధులతో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతానని తెలిపారు .ఈ కార్యక్రమంలో పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వరరావు, కో కన్వీనర్ జిల్లారపు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్, మాడివి రవి, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్, రాయుడు నాగేశ్వరరావు, భూక్యా రాజేష్ నాయక్, రాపాక రమేష్, పోలోజి క్రాంతి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు అరెస్ట్

**–చత్తీస్గడ్ రాష్ట్రంలో ఇతని పైన 05 లక్షల రివార్డ్**

పుట్టం మున్నా సన్నాల్ 2004వ సంవత్సరం నుంచి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ ఆయుధ దళ సభ్యునిగా పనిచేస్తున్నాడు. 2004-2006 కాలంలో గంగలూరు ఏరియా మిలీషియా సభ్యుడిగా, 2006-2007 కాలంలో గంగులూర్ ఏరియా కమిటీ దళసభ్యునిగా, 2007 నుండి 2011 మధ్యకాలంలో సామేద్ ఏరియా కమిటీ దళసభ్యునిగా, 2011 నుండి 2022 మధ్య కాలంలో మడవి హిడ్మా సంతోష్ నాయకత్వంలో మావోయిస్టు బెటాలియన్ సభ్యునిగా పనిచేసాడు.2022 లో ఏసిఎం గా ప్రమోషన్ పొంది ఇప్పటి వరకు కిష్టారం ఏరియా ఎల్ ఓ ఎస్ డిప్యూటీ దళ కమాండర్ గా పనిచేస్తున్నాడు.ఇతను ఎస్ ఎల్ ఆర్ ఆయుధాన్ని కలిగి ఉండి ఇతర మావోయిస్టు దళసభ్యులతో కలిసి అనేక విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నాడు. 2007లో తాడిమెట్ల దగ్గర మాటు వేసి 12 మంది సిఆర్పిఎఫ్ జవాన్లపై దాడి చేసి హతమార్చిన ఘటనలో ఉన్నారు .2010లో చింతల్నార్ అటవీ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ పోలీసులపై కాల్పులు జరిపి 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లన హతమార్చిన ఘటనలో,2013 మే నెలలో కిష్టారం దగ్గర ముగ్గురు సిఆర్పిఎఫ్ జవాన్లను దాడి చేసి చంపిన ఘటనలో ఉన్నారు .2014లో కాసల్పాడు దగ్గర 14 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను చంపిన ఘటనలో , 2018లో మైన్ ప్రూఫ్ వెహికల్ మీద కాల్పులు జరిపి 09 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో ఉన్నారు .2021 జిరామ్ ఘాట్ సంఘటనలో 22 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలతో పాటు ఇటీవల ఏర్పాటు చేసిన ధర్మారం క్యాంప్ మీద దాడి వంటి దాడులలో ఇతను పాల్గొన్నాడు.

అరెస్టు కాబడిన రెండో వ్యక్తి జాడి పెద్దబ్బాయి గత మూడు సంవత్సరాలుగా ఛత్తీస్గడ్ రాష్ట్రం 1స్ట్ బెటాలియన్ మావోయిస్టులకు కొరియర్ గా పనిచేస్తున్నాడు. ఇద్దరు నిందితుల వద్ద నుండి ఒక బ్యాగు,పది జిలెటిన్ స్టిక్స్, రెండు ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, మావోయిస్టు కరపత్రాలు స్వాధీనం చేసుకోవడమైనది. అరెస్ట్ కాబడిన నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్ట్ కు తరలించడం జరుగుతుంది.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సహకరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, అమాయకపు ఆదివాసీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .

# శ్రీరామనవమికి సర్వం సిద్ధం



భద్రాచలం (సూర్య మేజర్ న్యూస్)- ఏప్రిల్ 17 ,18న జరగనున్న శ్రీరామనవమి మహా పట్టాభిషేకం మహోత్సవములకు ఇతర రాష్ట్రాల నుండి దూర ప్రాంతాల నుండి భద్రాచలం రానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండ అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు తో సర్వం సిద్ధం చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు.. గురువారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీరామనవమి ఏర్పాట్లపై భద్రాచలం డివిజన్ ఉన్నత స్థాయి అధికారుల సమీక్ష సమావేశము నిర్వహించారు.. అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో దామోదర్ రావు, మాట్లాడారు.. శ్రీరామనవమి మహా పట్టాభిషేకం మహోత్సవాల్లో భాగంగా సంబంధిత అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించి ఎటువంటి చెడ్డ పేరు తేకుండ బాధ్యతలు నిర్వహించాలని శ్రీ సీతారామచంద్రస్వామి మహోత్సవములకు సంబంధించిన పనులను సకాలంలో పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించి మంచి పేరు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆదేశించారు.శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం , పట్టాభిషేకం మహోత్సవాల కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఆదేశాల మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు.అధికారులు, భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కు వెళ్లకుండ పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని, భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు , రూములు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు..భద్రాద్రి రామయ్య పెళ్లి వీక్షించడానికి రానున్న భక్తులకు ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, సెక్టర్ లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామని పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించడం జరిగిందని అధికారుల పర్యవేక్షణ, బాధ్యతగా నిర్వహించాలని ఆయన తెలిపారు.సుధీర దూర ప్రాంతాల నుండి రాబోయే భక్తులకు ఇబ్బందులు లేకుండా భక్తులకు కొరకు అన్ని వసతులతో పాటు ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక మైన దృష్టిసారించి దాదాపు 200 మంచినీటి కొళాయిలు ఏర్పాటుకు సిద్ధం చేశామని, త్రాగునీరు సక్రమముగా సరఫరా చేయుటకు మంచినీటి పై పర్యవేక్షణకు 30 మంది అధికారులను, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు ఆయన తెలిపారు.వాహనాల పార్కింగ్ విషయంలో కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే రిస్కుటీములను అందుబాటులో ఉంచుకోవాలని ఫైర్ అధికారులకు సూచించారు.. భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ కేట్లు ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజయితగాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. స్వామిరి కళ్యాణ మండపానికి వచ్చే టప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, భద్రాచలం పట్టణ సిఐ సంజీవరావుకు ఆదేశించారు. వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలనితెలిపారు., 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఏరియా ఆస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణకు సూచించారు. కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు, ఇబ్బందులు కలగకుండా తలంబ్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు అందరికీ అందే విధంగా భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. సంబంధిత అధికారులు సీతారామచంద్రస్వామి కళ్యాణము పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయతో విధులు నిర్వహించి ఏప్రిల్ నెలలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలు విజయవంతం చేయాలని అధికారులు తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి మంచి పేరు తేవాలని ఆయన ఆదేశించారు..ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'మూడు ఫుల్లులు - ఆరు క్వార్టర్లు'



చర్ల ,సూర్య(మేజర్ న్యూస్)–కూలీ నాలీ చేసుకుని సాయంత్రం పూట కాసింత మద్యం తాగి ప్రశాంతంగా గడుపుదామనే మద్యం ప్రియులకు మాత్రం ధరలతో చుక్కెదురవుతోంది. సరే అప్పటికీ ఏదోలే అడ్జస్ట్ చేసుకుందామని అనుకుంటే తమకు కావాల్సిన బ్రాండ్ దొరకక పోవడం మరింత చిరాకు పెడుతోందని మద్యం ప్రియుల వేదన. ఇదంతా ఎక్కడ జరుగుతుందోనని ఆరా తీస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఉన్న ముచ్చటగా మూడు మద్యం షాపులు మిలాఖత్ అయి అదేనండి సిండికేట్ అయి... మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధర కంటే రూ.20 ల నుంచి రూ.50ల వరకు అధికంగానే విక్రయిస్తున్నారు. కాగా, మూడు మద్యం షాపుల్లో ఉన్న మద్యం అంటే మంచి మంచి బ్రాండ్లు సీదా మండలంలో కుప్పలు తెప్పలుగా వెలసిన బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. ఎందుకయ్యా ఇలా చేస్తున్నారని తెలుసుకోగా మద్యం త్వరగా విక్రయం కావడం డబ్బులు త్వరగా చేతిలోకి మారడం సహజంగా జరిగి పోతుంటే ఎందుకు రిస్క్ తీసుకోవడం అని వైన్ షాపు యాజమానుల ఆలోచన. ఇక మద్యం షాపుల్లో చాలా ఇన్ కమ్ ఉన్నదని భావించి పుట్టకొకటి చెట్టుకొకటి వెలుస్తూ పోయాయి. ఉదాహరణకు చర్లలోని బస్టాండ్ సెంటర్లో అడుగడుగున బెల్టు షాపులు వెలిశాయి. అంతెందుకు పాత చర్లలో కొంతమంది విలేఖర్లు సైతం బెల్టు షాపులు నడిపిస్తున్నారంటే అతిశయోక్తి కాదేమో. అంటే ఇక్కడ మద్యం షాపుల్లో కంటే బెల్టు షాపుల్లోనే విక్రయాలు "మూడు ఫుల్లులు – ఆరు క్వార్టర్లు"గా వర్ధిల్లుతోంది. ఇంతా జరుగుతోన్నా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటం పట్ల సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విలేఖరులకు, ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ శాఖల వారికి ముడుపులు భారీగానే అందుతున్నాయనే ఆరోపణలు రావడం కొసమెరుపు.

# గిరిజన గ్రామాలలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలి

**సంబంధించిన వివరాలను త్వరగా అందజేయాలి.**
**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఏజెన్సీ గిరిజన గ్రామాలలో జరుగుతున్న పనుల పురోగతి వేగవంతం చేసి పనులు పెండింగ్ లేకుండా వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన ఐటీడీఏ కార్యాలయానికి అందజేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ డిఇలు, ఏఈలకు ఆదేశించారు.గురువారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంజనీరింగ్ ద్వారా వివిధ రకాలైన పనుల గురించి ముందుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం జిల్లా డిడి ట్రైబల్ వెల్ఫేర్ తో ఖమ్మం పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి అలాగే ఇంజనీరింగ్ సంబంధించిన ఇతర పనుల గురించి ఆయన సమీక్షించి, పాఠశాలల మరమ్మత్తుల కొరకు నిధులు ఇప్పటికే కేటాయించినందున సాధ్యమైనంత తొందరగా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలలో మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే వెంటనే చేయించాలని అన్నారు. మైనర్ రిపేర్సు ఇంకా వేరే పాఠశాలల్లో ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మంకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో డీఈలు ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసి గిరిజన గ్రామాలలో స్మశాన వాటికలు, అంగన్వాడీ బిల్డింగులు, ఆశ్రమ పాఠశాల లు, జిపిఎస్ పాఠశాల గిరిజన గ్రామాలలో సైడ్ కాలువలు, సబ్ సెంటర్ల మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయించినందున వాటి యొక్క పనుల పురోగతి ఎంతవరకు పూర్తయినవి ,అలాగే సేవింగ్స్ నిధులతో పాఠశాలకు సంబంధించిన ఎక్స్ట్రా పనులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు సమర్పించి అనుమతి తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదులు, కరెంటు సంబంధించిన సమస్యలు ఉండకుండా ఫ్యాన్లు, లైట్లు, సమకూర్చాలని, పాఠశాలల్లో కరెంట్ బిల్లులు ఏమైనా పెండింగ్ లో ఉంటే కరెంట్ కట్ చేయకుండా చూడాలని, వేసవికాలం నడుస్తున్నందున విద్యార్థులకు కరెంటు లేకపోతే ఇబ్బందులు కలుగుతాయని అందుకు సంబంధిత ఏఈలు డీఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు అవసరమైన పనులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. మంచినీటి సమస్య ఉన్న చోట తప్పనిసరిగా ఆర్వో ప్లాంట్ లేదా హ్యాండ్ బోర్ వేయించాలని, అలాగే సబ్ సెంటర్లలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే తప్పనిసరిగా చేయించాలని, నిధులు మాత్రం వృధా కాకుండా చూడాలని అన్నారు. వచ్చేనెల 10వ తేదీ నాటికి ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన అన్ని పనులు పూర్తి కావాలని వాటికి సంబంధించిన బిల్లులు ఏప్రిల్ ఐదవ తేదీ నాటికి సమర్పించాలని, పనులు పూర్తి చేయకుండా అలాగే సంబంధించిన బిల్లులు సమర్పించని డీఈ లు,ఏఈలపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు మరియు డిఇలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

పినపాక సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు దుగినేపల్లి గ్రామం వాస్తవ్యులు ఉగ్గె రాంబాబు–విజయ దంపతుల కుమారుడు రాకేష్ వర్మ – అఖిల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న కోనేరు చిన్ని



సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)–మండలంలోని సీతంపేట బంజర గ్రామంలో జగదాంబ మాత,సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మండల ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతోఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండేలా అమ్మవారు దీవించాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో లావుడ్యా సత్యనారాయణ,లావుడ్యా మంగమ్మ,గుగులోతు రాందాస్, గూగులోతు భాస్కర్,లావుడ్యా గోపి,గుగులోత్ కృష్ణ,రావి రాంబాబు,మాతృ,హరిదాస్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా పూర్ణాహుతి, చక్రస్నానం..

-ముగిసిన బాలాజీ బ్రహ్మోత్సవాలు..







అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలో ప్రసిద్ధ చెందిన వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 23 నుండి ప్రారంభమై గురువారంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు స్వామి వారికి సుప్రభాత సేవ, ఆరాధన, బాల భోగ నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, చతుర్ద సానార్చన, నిత్య హవనము, మహా పూర్ణాహుతి, బలిహరణం, మహా కుంభ ప్రోక్షణ, పుష్పయాగం, ద్వాదశరాధనాలు, ప్రదక్షిణలు, మూకబాలి ధ్వజా రోహణం, శృంగార డోలోత్సవం, అర్చక పండిత సత్కారం, తీర్థ ప్రసాద గోష్టి తో ఉత్సవ పరిసమాప్తం చేశారు. దేవాదాయ ధర్మాదాయ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి, చక్రస్థానం, స్వామివారి శృంగారండోత్సవం యజ్ఞచార్యులు ప్రతాపురం గిరిజరాచార్యులు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ఇంటర్ స్టేట్ బోర్డు కోఆర్డి నేషన్ మీటింగ్

-తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, సతీష్ఘడ్ రాష్ట్రాల నుండి పాల్గొన్న ఇంటర్ స్టేట్ బోర్డు ఎక్సైజ్ అధికారులు..




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– రాబోయే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బోర్డర్ కో – ఆర్డినేషన్ మీటింగ్ ఐటీసి పేపర్ బోర్డ్ ప్రాంగణంలోని మయూరి సమావేశ మందిరంలో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి గౌరవ ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్ ఛత్తీస్గర్ రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల సహకారంతో తెలంగాణలోకి మద్యం, నాటు సారాయి, గంజాయి లాంటి మత్తు పదార్థాలు దిగుమతి కాకుండా చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు అదేవిధంగా తాత్కాలిక బోర్డర్ చెక్ పోస్ట్ ల ఏర్పాటు , ఇప్పటికే ఉన్న చెక్ పోస్టుల ను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల అధికారులతో కలిసి సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గణేష్ , ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్య చందర్ రావు, ఏలూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ, సుక్మా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గజేందర్, బీజాపూర్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాథోడ్, అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాహుల్, కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరం చంద్, భద్రాచలం ఎస్ హెచ్ ఓ రహిమున్నిసా బేగం, కొత్తగూడం ెడిటిఎఫ్ సాంబమూర్తి, జంగారెడ్డిగూడెం ఎస్ఈబిసిఐ పట్టాభి, చింతలపూడి ఎస్ఈబిసిఐ ప్రసాద్ ఎస్ఐలు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి





### :జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు.గురువారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ , శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,11,369 మెట్రిక్ టన్నుల దాన్యం వస్తుందనే అంచనాతో 128 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ, బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దుతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2203, బి గ్రేడ్ రకం 2183 రూపాయలుగా మద్దుతు ధర నిర్ణయించినట్లు చెప్పారు.ఏప్రిల్ 1వ తేదీ న 61కొనుగోలు కేంద్రరాలు , ఏప్రిల్ 5 న 36 కొనుగోలు కేంద్రరాలు మరియు ఏప్రిల్ 10 న 31 ధాన్యం కొనుగోలు కేంద్రరాలను ప్రారంభించాలన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజాప్రతినిధులకు చెందిన ప్లెక్సీలు, ఫొటోలు లాంటివి లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణకు వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం రైతులకు టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాటుపై చెక్ లిస్టు జారీ చేస్తామని, ఆ ప్రకారం ఏర్పాట్లు చేసి ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మన జిల్లాకు సమీప రాష్ట్రాల నుండి దాన్యం వచ్చే అవకాశం ఉన్నందున నియంత్రణకు సరిహద్దులో 8 చెక్ పోస్టులను ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని ఏ రోజు కారోజు ఆన్లైన్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని దిగుమతిలో జాప్యం జరుగకుండా రైస్ మిల్లర్లు తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు ప్రక్రియపై ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. దాన్యం విక్రయాలు నిర్వహణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందని, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించు విధంగా రైతులను సన్నద్ధం చేయాలని చెప్పారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సెంటర్ ఇన్చార్జిపైనా, మిల్లర్లుపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు విక్రయాలు నిర్వహణకు వచ్చునపుడు ఆధార్, బ్యాంకు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.రైతు యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీ ఆధారంగా రైతు యొక్క రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఈ యాసంగి నుంచి కొత్తగా ఐరీస్ ద్వారా ధాన్యం సేకరణ పద్ధతిని అమలు పరుస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.గన్నీ సంచులు కూడా సిద్ధంగా ఉంచాలని, ఆన్లైన్ చేసిన రైతులకు మాత్రమే గన్ని సంచులు ఇవ్వాలని చెప్పారు. గన్నీ సంచులు తీసుకున్న రైతుల వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలియన్లు, మాయిశ్చర్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. తూకపు బాట్లు తనిఖీ చేసి సీల్స్ వేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనిఅధికారులకు సూచించారు.సీఎంఆర్ 2023 -24 ఖరీఫ్ సంబంధించి డెలివరీలను సకాలంలో చేయు విధంగా రైస్ మిల్స్ ను తనిఖీ చేసి వారంలోగా నివేదికలు అందించవలసిందిగా పౌరసరఫరాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ధాన్యం మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , డిఆర్డిఓ విద్యచందన , పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్, పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిసిఓ కుర్షిథ్ , వ్యవసాయ అధికారి బాబురావు , జిసిసి మేనేజర్ విజయకుమార్ , తూనికలు కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి అలీం. రెస్ మిలర్ అసోసియేషన్ నుండి ఆనందరావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# తాగునీరు వృధా ...పట్టించుకోని అధికారులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-అసలే వేసవి కాలం నీటి దాహార్తికి తట్టుకోలేక ప్రజలు రోడ్లు ఎక్కుతున్న సందర్భం .అయినా పాల్వంచలో తాగు నీటి వృధా ఆగ టం లేదు. పారిశ్రామిక పట్టణమైన పాల్వంచలో కిన్నెరసాని నుంచి పైపు లైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుం టారు. అయితే పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ పైపులైన్లు పగిలిపో వడంతో పెద్ద ఎత్తున నీరు రోడ్లపా లవుతుంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే పట్టణంలోని భద్రాచలం జాతీయ రహదారి పైన ప్రధాన పైపులైన్లు పగిలిపోయి పెద్ద ఎత్తున నీరు బయటకు ఉబికి వస్తోంది. స్థానిక ఇందిరా కాలనీ ఐఓసి పెట్రోల్ బంక్ వద్ద పైపులైను లీకేజీ కారణంగా రహదారి ద్వంసం అయిపోయింది . ఇదే రహదారిలోని తెలంగాణ జెన్కో ట్రైనింగ్ సెంటర్ ప్రధాన ద్వారం ఎదురుగా పైప్ లైన్ పగిలిపోయి నీరు వృధాగా పోతుంది. నిత్యం రద్దీగా ఉండే అంబేద్కర్ సెంటర్లో పైప్ లైన్ లీకేజీ కారణంగా మీరు బయటకు వస్తోంది. దీంతో తరచూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక పట్టణంలోని గట్టాయిగూడెం బొల్లోరు గూడెం, ఇందిరా కాలనీ, అయ్యప్ప నగర్, టీచర్స్ కాలనీ , బాపూజీ నగర్ ప్రాంతాలలో పైప్ లైన్ ల నుంచి నీరు వృధాగా పోతుంది. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానిక బాపూజీ నగర్ వా సులు ఆరోపిస్తున్నారు. ఈ వృధా నీరు కాలనీలను సరిపోయేంతగా వస్తుందంటే పరిస్థితిని అర్థం చేసు కోవచ్చు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా తాగునీటి వృధాను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 108 అంబులెన్స్ లో సుఖ ప్రసవం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలం బద్దుతండకు చెందిన శ్రీనివాసరావు భార్య డి. అలివేలు పురిటి నొప్పులు రావడంతో బాధపడుతుండగా 108 కు సమాచారం అందించారు. 108 అంబులెన్సు చేరుకొని గర్భిణిని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించే క్రమంలో మార్గ మధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటి జీ. రాధా, ఆశ వర్కర్ మంగ సాయంతో మార్గ మధ్యలోనే సుఖ ప్రసవం జరిపించగా మగ బిడ్డ జన్మించాడు. తర్వాత సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో మార్గమధ్యంలో సుఖ ప్రసవం జరిపించిన ఈఎంటి జీ. రాధా, ఆశ వర్కర్ మంగా, పైలెట్ సంపత్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## టేకులపల్లి మండలంలో పర్యటించిన డిఎస్పి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలోని పలు పంచాయతీలలో ఇల్లెందు డి.ఎస్.పి ఎన్ చంద్రభాను గురువారం పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి సౌకర్యాల ఏర్పాటును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు జరిగే సమయంలో పాఠశాలకు ప్రహరీ గోడ ఉందా, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అని పరిశీలించారు. బోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం, సంపత్ నగర్, ఒడ్డుగూడెం, లచ్చగూడెం, పాతర్లగడ్డ, బోడు, ఎర్రయ్య గూడెం, కోపురాయి, రామచంద్రునిపేట , తుమ్మల చలక తదితర గ్రామాలలో పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను తనికీ చేశారు. ఆయన వెంట బోడు ఎస్ఐ శ్రీకాంత్ ఉన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిర్రా రవికుమార్
### -మణుగూరు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరులో బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన చిర్ర రవికుమార్ మేదరమెట్ల శ్రీనివాసరావులకు ఇరువురికి సమానంగా 16 ఓట్లు 16 ఓట్లు వచ్చాయి దీంతో ఎన్నికల అధికారి టాస్వేయగా చిరా రవికుమార్ టాస్ లో గెలుపొంది మొదటి ఆరు నెలలు అనగా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు పదవి బాధ్యతలు నిర్వహించనుండగా అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి మార్చి 2025 31 వరకు మేదరమెట్ల శ్రీనివాసరావు అధ్యక్ష హోదాలో కొనసాగుతారు జనరల్ సెక్రటరీ పదవికి జరిగిన పోటీలో దాసరి కవిత 23 ఓట్ల సాధించి గెలుపొందగా ప్రత్యర్థి చిరాస్ సరస్వతి కి 19 ఓట్లు పోలయ్యాయి ఒక ఓటు జనరల్ సెక్రటరీ పదవికి ఎవరికి వేయకుండా మురిగిపోయింది. ఇరువురు అభ్యర్థులు సమాన ఓట్ల సాధించడంతో ఇరువురు చేరే ఆరు నెలలు అధ్యక్ష పదవిలో కొనసాగుతారు..





# స్వయంభు నారసింహం స్వామిపులి గుట్ట మహిమలు





రాతి తాబేలు.



కోనేటి లో రాతి మొసలి.

**స్వామివారిని చూస్తూ ఉంటే మిట్ట మధ్యాహ్నం ఓంకార ధ్వనిస్తూ ఉంటుంది**

**రాతి తాబెలును తాకితే ఎన్నో పరిష్కారాలు**



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండలపరిది లోని గొల్ల పూడి గ్రామ పొలిమేరల్లో గొల్ల పూడి పాలడుగు గన్నవరం బోనకల్ మండలం రాపల్లి గ్రామాలకు సరిగ్గా మధ్యలో జనావాసాలకు దూరంగా ప్రశాంతం మైన వాతా వరణ%శీ% లొ నెలకొని వున్న పురాతన మైన స్వయంభూ నారసింహ క్షేత్రం పులి గుట్ట ఈ స్వామి మహిమలు ఒకే గుట్ట పై స్వామి రెండు చోట్ల స్వయంభూ గా వెలసి యున్న క్షేత్రం ఇక్కడ స్వామికి ఈశాన్యం లో మొత్తం బండ పై సహజం గా ఏర్పడిన పుష్కరిణీ(కోనేరు)వున్నది ఇది ఎప్పుడూ ఎండి పోలేదు మిట్ట మధ్యాహ్నం తదేకంగా గా చూస్తూ వుంటే స్వామి వారి నుండి ఓ%శీ%కారం ఎల్లవేళలా ద్వనిస్తూ వుంటుంది .స్వామి వెలిసిన నా మాల మధ్య స్వామి వారి ఆకారం దర్శన మిస్తుంది. స్వామి మొదటగా వెలిసిన గుహ(మూల స్వామి) పైన నరసింహుని ఆకారం స్పష్టంగా గోచరిస్తుంది. గుట్ట ను చీల్చుకుని మొలిసిన వేప మొక్క వద్ద చాలా చల్లటి వాతావరణం వుంటుందిసాయంత్రం పూట వేప చెట్టు చివరల మధ్య స్వామి ఆకారం లేశ మాత్రం గా దర్శన మిస్తుంది గిరి ప్రదక్షిణ మార్గం లో గిన్నె చెట్టు దగ్గర లో గుట్ట పై సహజ నా మాలు గోచరిస్తాయి కోనేటి పై రావణాసురుడు సీతాదేవిని అపహరించుకు పోయేటప్పుడు రథ చారలు ఏర్పడి (ఇప్పటికీ అవి చూడొచ్చు)వాటి ఆధారంగా గా రామ లక్ష్మణులు సీతాన్వేషణ లో భాగం గా పులి గుట్ట ను సందర్శించి స్వామిని అభిషేకించి ఇక్కడ రెండు శిలలు ఎలక చెట్టు,జమ్మి చెట్టు ప్రతిష్టించారని భక్తుల విశ్వాసం. సంతాన లేమి తో బాధ పడే దంపతులు పెళ్లి కాని యువతీ యువకులు ఇక్కడ మొక్కు కుంటే సంతాన ప్రాప్తి లభిస్తుంది అని భక్తులు నమ్మకం వివాహం కానీ వారు ఇక్కడ మొక్కుకుంటే పెళ్లిళ్లు జరిగాయని చెబుతుంటారు పశువులుకానీ వస్తులుకానీ పోగొట్టుకున్న వారు పులి గొ%శీ%డ లక్ష్మీ నారసింహుని కి మొక్కు కుంటే అవి దొరుకుతాయని ప్రతీక. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళాలి అనుకునే విద్యార్థులు ఇక్కడ మొక్కుకుంటే వీసా వస్తుందని చాలా మంది విద్యార్థులు ఇక్కడి స్వామి వద్దకు వస్తారు వివాదాలుఘర్షణలుఏ విధమైన మానసిక సమస్యల విముక్తి కైనా ఇక్కడ స్వామిని పూజించి ఇక్కడి రాతి తాబేలును దర్శిస్తే అవి పరిష్కారం అవుతాయిఈ స్వామి మహిమలు కోకొల్లలు పులి గుట్టను చుట్టుపక్కల మండలాలు కాకుండా కాకుండా కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాల నుండి లక్ష్మి నరసింహ స్వామి సందర్శించి దర్శించుకుంటారు.

# పార్టీ శ్రేయస్ కొరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి

**రాష్ట్ర గడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా తో సత్కరించిన కొరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి, నేలకొండపల్లి ఎంపీటీసీ దోసపాటి కల్పన.ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మీరు నాతో కలిసి పార్టీ కోసం పనిచేసిన జ్ఞాపకాలు నేను ఎన్నడూ మర్చిపోలేనని చెప్పారు.నాతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యక్రమంలో పాల్గొని నడిచిన జ్ఞాపకాలు గుర్తున్నాయని చెప్పారు. పార్టీని ముందుకు నడిపించే దానిలో ముందుండాలని కోరారు.సత్కారాల కంటే ఆత్మీయత చాలా గొప్పదని చెప్పారు.పార్టీ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ సత్కారాల కంటే మన ఆత్మీయత చాలా గొప్పది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, నేలకొండపల్లి ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఇంచార్జ్ రాయపూడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కృష్ణాపురం విద్యార్థిని



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** జాతీయస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బోల్లేద్దు హనీ ( దానవాయిగూడెం గురుకుల పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని) ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. ఈనెల మార్చి 31 నుంచి ఏప్రిల్ 3 వ తారఖు వరకు బీహార్ రాష్ట్రం పాట్నా లో జరగబోయే 33 వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున పాల్గొనేందుకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె .జగదీశ్వర యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా హనీని ఎ ా ం . ్ శ ా ల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# ఘనంగా జల బిందెల కార్యక్రమం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :** ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో శ్రీ కంతమహేశ్వర స్వామి సూరమాంబ కళ్యాణ మహోత్సవం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో జలబిందెల కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున జల బిందెలు ఎత్తుకొని గ్రామంలోని పురవీధుల్లో తిరుగుతూ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి దేవుళ్లకు జల బిందెలు సమర్పించారు. ప్రజలందరూ సుఖ సంతోశాలతో ఉండాలని, పాడిపంటలతో తులతూగాలని, అష్టైశ్వర్యాలు కలిసి రావాలని కోరుకున్నట్లు చెప్పారు.గౌడ సంఘం పెద్దలు బేరీలు, డప్పుల మోతలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. యువకులు, యువతులు సెల్ఫీలు దిగుతూ తమ ఫోన్లలో చిత్రాలను బంధించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయండి

**కేతినేని హరీష్ చంద్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి**





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 28 ఖమ్మం నగరం స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 42 వసంతాలు ( మార్చి 29, 1982 ) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మార్చి 29న ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు పతాకావిష్కరణ 42 మంది పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం ఎన్టీఆర్ రాజకీయ చిత్ర ప్రదర్శన జరుగును ఈ కార్యక్రమం అనంతరం భోజనాలు ఏర్పాటు కలదు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పార్లమెంట్ ఇన్చార్జిలు హాజరుకానున్నారు కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తప్పక హాజరుకావాలని కోరుతున్నాము

# విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో కిరాణాషాపు దగ్ధం

**రూ. 1.80 లక్షల అస్తి బుగ్గిపాలు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(మార్చి27 ) మండలం చర్లపల్లి గ్రామంలోని కిరాణాషాపు గురువారం అగ్నికి ఆహుత్కెంది. చర్లపల్లికి చెందిన వల్లభినేని రమేష్ కిరాణా షాపును మూసి వేసి ఖమ్మం వెళ్ళాడు. షాపులో ఎవరు లేని సమయంలో ఒక్కసారి మంటలు రావటంతో గ్రామస్తులు మంటలను ఆర్పటానికి చేసిన ( ఎ ్ య ్ ు త ్ ౨ ం విఫలమైనాయి.ఫైరింజన్ కూడా రాక పోవటంతో కిరాణ షాపు పూర్తిగా కాలింది. కిరాణాషాపులో నూనె,పెద్ద ఎత్తున సరుకులు ఉండటంతో మంటలు ఎగిసి పడ్డాయి.సంఘటన స్థలాన్ని ఆర్ఐ జార్జీ సందర్శించి వివరాలు సేకరించారు. సుమారు 1.80 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు.

## దొంగలున్నారు జర జాగ్రత్త: ఎస్.ఐ కొండలరావు



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- దొంగలున్నారు జర జాగ్రత్తగా ఉండండి,విధుల్లో చేరిన రెండు నెలల్లోనే పోగొట్టుకున్న పదిమంది మొబైల్స్ ట్రేడ్ చేసి పట్టుకొని బాధితులకు అప్పచెప్పడం జరిగిందని మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.కొండలరావు అన్నారు. గురువారం స్థానిక స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొబైల్ ఫోన్లను భద్రంగా దాచుకోవాలని,జనాలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.బస్టాండ్లో,ఇతర రద్దీగా ఉన్న ప్రదేశాల్లో అపరిచితులు సెల్ ఫోన్లు దొంగలించడం లేక జారిపడటం జరుగుతుందని,ఎవరైనా సెల్ ఫోన్లు పోతే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.అలా అందించిన వెంటనే తాము దాన్ని ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అందించడం జరుగుతుందన్నారు.

## ఉల్లి లోడుతో వెళుతున్న ట్రక్ ఆటో ఢీ కొట్టిన కారు



ఇద్దరికి వ్యక్తులకు గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం తుమ్మలపల్లి వద్ద జాతీయ రహదారిపై ట్రక్ ఆటో, కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఒకరికి గాయాలు కాగా ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. తిరువూరు నుండి ఉల్లిపాయ లోడుతో సత్తుపల్లికి వెళుతున్న ట్రక్ ఆటో, ఏపీ రాష్ట్రం గన్నవరానికి చెందిన కుటుంబ సభ్యులు కొత్తగూడెంలోని వివాహానికి హాజరై తిరిగి గన్నవరం వెళుతుండగా కారు అదుపుతప్పి ట్రక్ ఆటోను ఢీకొనడంతో వర్క్ బోల్తా పడిధ్వంసం అయింది. కారు ఆటోని ఢీకొని కల్వర్టుని ఢీకొట్టడంతో కారు ముందు భాగం నూజు నుజ్జు అయింది. కేవెం బంజర్ గ్రామానికి చెందిన ట్రక్ డ్రైవర్ శ్రీనుకి తీవ్ర గాయాలు కాగా కారులో ప్రయాణిస్తున్న గీత అన్వేష్ స్వల్ప గాయాలు అయ్యాయి. కారులో ఇద్దరు మహిళలు ఇద్దరు పురుషులు ప్రయాణిస్తున్న మిగిలిన వారికి ఎటువంటి గాయాలు కాలేదు. ప్రమాద ఘటన తెలిసి వివెం బంజర పోలీసులు ఘటన స్థాయికి చేరుకొని పరిశీలించారు. స్థానికులు క్షతగాత్రులను తిరువూరు ప్రైవేటు ఆసుపత్రికి హైవే అంబులెన్స్ లో తరలించారు.



## గుడి ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి



**కల్లూరు మార్చి28(సూర్య న్యూస్):** కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధి రామనగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా ం ా గ ్ వ ు ం ు ు దయానంద్.కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రాగమయి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆస్సిసులు రామనగర్ ప్రజలకు ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుల సత్యం బాబు, షేక్ యాకుబ్ హాలి, నోటి కృష్ణా రెడ్డి,యాస శ్రీకాంత్,దారా రంగ, మేకల సాంబశివరావు,షేక్ ఉస్మాన్,సంఘం రామకృష్ణ, కుంచాల గురవయ్య, బైర్ల కాంతారావు,తోట సుబ్బారావు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తరితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం







**ఖమ్మం సూర్య బ్యూరో :** ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో గురువారం జరిగిన పలు శుభకార్యక్రమాలకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఖమ్మం సారథినగర్ లోని గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్లో జరిగిన పిల్లి వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి, వాసవి గార్డెన్స్ లో జరిగిన సారిక పాపారావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. కూసుమంచి మండలం గైగొళ్లపల్లి గ్రామంలో సంగబత్తుల లక్ష్మారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని మంద్రాస్ పల్లి గ్రామంలో ఇటీవల అకాల మరణానికి గురైన నేలకొండపల్లి జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి తోళ్ళ బుచ్చాలు కుమారుడు శ్రీనివాస్ - బ్యూలా వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జర్నలిస్టుల సంఘం నాయకులు జర్నలిస్టులు,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య.ఈ కార్యక్రమం లో జర్నలిస్టుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడు హనుమంతరావు,మండల అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు,సివిఆర్ న్యూస్ ఛానల్ ఉపేందర్, జర్నలిస్టు సంఘం నాయకులు సిహెచ్.ముక్కంటి,మేళ్లచెరువు వెంకటేశ్వర్లు,వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు పక్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భూ రక్షణా బృందాలతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి జాబితాను తగుచర్యల నిమిత్తం భూ రక్షణా బృందాలకు అందజేసినట్లు, వాటిపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో స్థలాల వారిగా అధికారులు చేపట్టిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. వైఎస్సార్ కాలనిలో ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన అసైన్డ్ భూమిపై సర్వే చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఎన్ని ప్లాట్లు ఉన్నవి, ఎన్ని ప్లాట్లలో నిర్మాణాలు ఉన్నవి, ఎన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నది తనిఖీలు చేయాలన్నారు. ప్లాట్ల విషయమై ఆధారాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివాసం లేని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 1 లోగా ప్రారంభించాలి



**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 1 లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో రబీ ధాన్య సేకరణ కార్యాచరణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 151 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు,ఇట్టి కేంద్రాలు ఏప్రిల్ 1 నుండి అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. జిల్లాలో రబీలో 171357 మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు రానున్నట్లు అంచనా వుందని అన్నారు. ఐకెపి ద్వారా 28, పిఏసిఎస్ ద్వారా 96, డిసిఎమ్ఎస్ ద్వారా 27 ధాన్య కొనుగోలు కేంద్రాలు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. గన్ని బ్యాగులు, తూకం, తేమ యంత్రాలు, ప్యాడీ క్లినర్లు కేంద్రాలకు అందజేయాలన్నారు. కేంద్రాల బాధ్యులకు శిక్షణ నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతున్న కేంద్రాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.



సెక్టార్ల వారిగా ధాన్య రవాణాకు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను సిద్ధం చేయాలన్నారు. మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, సంబంధిత వారితో సమావేశాలు చేపట్టాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీడ, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రకారం తేమ శాతం వుండేలా, తాల్ లేకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి, కనీస మద్దతు ధర పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, డిఆర్డీఓ సన్యాసయ్య, ఆర్డీవో ఆఫ్రీన్, డిఎం మార్కుఫెడ్ సునీత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య విత్తన క్షేత్రమును సందర్శించిన ఉమెన్స్ కళాశాల విద్యార్థినులు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** ఖమ్మం జిల్లా వైరాలో నెలకొని ఉన్న మత్స్య విత్తన క్షేత్రమును ఖమ్మం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు గురువారం ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సందర్శించారు. వైరా ఫిషరీస్ డిపార్ట్మెంట్ కు చెందిన ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ జి. చాముండేశ్వరి చేప విత్తనాలు, చెరువులు, పెంపక విధానం, వలలు, చేపలకు వచ్చు వ్యాధులు గురించి వలు విషయా లను విద్యార్థులకు వివరించారు. ఫీల్డ్ మెన్ బెనర్జీ బాబు ప్రేరేపిత ప్రజననం గురించి పీయుష గ్రంధి సంగ్రహణమును ఇంజక్షన్ చేయుట గురించి విద్యార్థులకు వివరిం చారు. ఫిషర్ మెన్ వెంకటరమణ, ఫీల్డ్ మాన్ రఘుపతి దోమల నివారణకు పెంచే గాంబూసియ చేపలను విద్యార్థులకు చూపించారు. వలల గురించి వివరించారు .ఈ ఫీల్డ్ ట్రిప్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ జి పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర ఉపన్యాసకులు జి.రామకుమారస్వామి,డిగ్రీ ఫైనల్ఇయర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఏజన్సీ ప్రాంత గిరిజనులకు రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ మినహాయించాలి

**రిజిస్ట్రేషన్ ముసుగులో అమాయక గిరిజనులు దోచుకుంటున్న మధ్య దళారులు, సంబంధించిన అధికారులు మరియు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి...**

**1959 యాక్ట పేరుతో రిజిస్ట్రేషన్ చేయటం సరైంది కాదు.**

**ఏజెన్సీ ప్రాంతం రిజిస్ట్రేషన్ కు జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి .**

**వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రెవెన్యూ ,గిరిజన శాఖలు, సమగ్ర విచారణ చేపట్టాలి...**

**గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం.**

**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని 1/70 యాక్టు అమలులో ఉన్న ఏన్కూర్ మండల లోని ఆస్తుల బదలాయింపు యాక్టు లోబడి జరగటం లేదని,అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని పదే పదే ప్రసార మాధ్యమాల లో వస్తున్నాయని, సంబంధిత శాఖ అధికారులు వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్ట్రేషన్ లను పరిశీలించడం, ఏన్కురు మండలం లోని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆస్తుల బదలాయింపు చేయించి ప్రవేటు బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ఎగబడి దళారులను నియమించి లక్షల రూపాయల మోసానికి గురి చేస్తున్న విషయం గుర్తించిన గిరిజన సంఘం నేతలు భూక్యా వీరభద్రం, బానోత్ హరిచంద్ లు గురువారం వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సందర్శించారు. సబ్ రిజిస్టర్ కరుణ ను కలిసి అక్రమ రిజిస్ట్రేషన్ లను ఆపాలని డిమాండ్ చేశారు. అంతే గాక గిరిజనుల స్టాంప్ డ్యూటీ మినహాయించాలని కూడా ఒక మెమొరాండం అందజేశారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఏన్కూరు మండలం గిరిజన చట్టాలకు భిన్నంగా అక్రమ



రిజిస్ట్రేషన్ చేయడం చట్ట ఉల్లంఘన పాల్పడటం అవుతుందని ఇది సరైనది కాదని గుర్తు చేశారు. అంతే గాక గిరిజన చట్టాల అమలు విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రవేటు రుణాల పేరుతో అమాయక గిరిజనులను మోసగిస్తున్న వైనాన్ని వివరిస్తామని, ఇచ్చిన రుణాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ప్రవేటు బ్యాంకుల ప్రచార బోర్డుల పై అభ్యంతరం వ్యక్తం చేశారు. సబ్ రిజిస్ట్రార్ కరుణ వెంటనే తొలగించారు. గిరిజనుల కు రక్షణ గా ఉన్న 1/70 చట్టాని కి విఘాతం కలిగించే చర్యలను అరికట్టాలని 1/78 సవరణ ప్రకారం ఆస్తుల బదలాయింపు విధిగా జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాలని చట్టం నిర్దేశిస్తుందనీ దాని ప్రకారమే రిజిస్ట్రేషన్ లు చేయాలని కూడా రిజిస్ట్రార్ కు తెలిపారు. గిరిజన చట్టాలు ఉల్లంఘన పై రాష్ట్ర గిరిజన ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫిర్యాదు చేస్తామని చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ చేపట్టి మధ్య దళారుల, ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకులు, భాగస్వామ్యం అయినా రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులు పై సమగ్రమ విచారణ చట్టి చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభలు




హాజరుకానున్న సిఎం, పలువురు రాష్ట్ర మంత్రులు

రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ

**ఖమ్మం,సూర్య(మేజర్ న్యూస్ ):** టియుడబ్ల్యూజె (ఐజెయు) మూడవ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మే నెల చివరి వారంలోఖమ్మంలో జరగనున్నట్లు టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తెలిపారు. ఈమహాసభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలనేతలు, వివిధ వర్గాల ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్రమహాసభల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక సమావేశం గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మహాసభలనిర్వహణకు సంబంధించి ఖమ్మంజిల్లాకు అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రమహాసభలు నిర్వహించడం ఖమ్మంలో ఇది మూడోసారి అని గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రెండు సార్లు మహాసభలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహాసభల నిర్వహణను పురస్కరించుకుని ఏప్రిల్ మొదటి –వారంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నామని దీనికి రాష్ట్ర కమిటీ బాధ్యులు హాజరవుతారని తెలిపారు. –మహాసభలలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధన కోసం చర్చించడం జరుగుతుందని రాంనారాయణ తెలిపారు. ఖమ్మంజిల్లా ఎన్నో ప్రజా ఉద్యమాలతో పాటు చారిత్రిక మహాసభలకు ఆతిథ్యమిచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, జర్నలిస్టులు పూర్తి సహాయ సహకారాలను అందించి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కమిటీ బాధ్యులు ఎన్. వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నాయకులు నలజాల వెంకట్రావు, శివానంద,ఎం.పాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్, కూరాకుల గోపి, వై. మాధవరావు, ఎస్ కె –మోహినుద్దీన్, తాళ్లూరి మురళి, నామ పురుషోత్తం, జనార్ధనాచారి, మేడి రమేష్, భవాని సింగ్, ఆలస్యం అప్పారావు, –ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్, రవికుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిరాగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎస్ఐ బాదావత్ రవి







**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** చిరాగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఏన్కూర్ ఎస్సై బాదావత్ రవి అన్నారు. మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామంలో గల ఆదివాసి కుటుంబాలకు చిరాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు లక్ష 30 వేల విలువగల 70 సోలార్ లైట్లు ఎస్ఐ బాదావత్ రవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సేవలు గురించి తెలుసుకొని అమెరికా చెందిన అఖిల్ బామ్మాని అనే విద్యార్థి ఫౌండేషన్ ద్వారా సోలార్ లైట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఫౌండేషన్ గత 21 సంవత్సరాలుగా నడిపిస్తున్నట్లు తెలిపారు. భారతదేశానికి చెందిన యువకుడు అమెరికాలో చదువుకుంటూ పార్ట్ టైం ఉద్యోగం చేసుకుంటూ ఆదివాసి కుటుంబాలకు,నీరు పేదవారికి సాయం చేయడం అభినందనీయమన్నారు. చిరాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవిడ్ లో సుమారు 6 లక్షల విలువ చేసే కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. అనంతరం ఆ గ్రామంలోని సుమారు 80 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నరేష్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కావ్య హాస్పిటల్స్ ఖమ్మంలో అత్యాధునిక వైద్య సేవలు

**ఖమ్మం సూర్య బ్యూరో :** కావ్య హాస్పిటల్స్ లో జనరల్ మెడిసిన్ , డయాబెటాలజీ , ఎండోక్రినాలజీ, క్రిటికల్ కేర్ వైద్య సేవలు – 24/7 వైద్య సేవలు ఉభయ ఖమ్మం జిల్లాలకు అత్యాధునిక వైద్యం తక్కువ ధరలకు అందిస్తోంది. వాటి తో పాతుగా కొత్తగ హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ నుండి వైద్యులు డా.వెంకటేష్ బొల్లినేని– వాస్కులర్ వ ం రి య ం ం ఎండోవాస్కులర్ సర్జన్ ఖమ్మంలో నీ కావ్య హాస్పిటల్స్ లో ప్రతి 1వ మరియు 3వ మంగళవారం అందుబాటు లో ఉంటారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ ప్రముఖ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్.సుభాకర్ నాదెళ్ల ప్రతి నెల 2వ బుధవారం కావ్య హాస్పిటల్స్ ఖమ్మంలో అందుబాటు లో ఉంటారు అని కావ్య హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్. కావ్యచంద్ యలమూడి , చైర్మెన్ రవీందర్ యలమూడి , ప్రసూన పారుపల్లి తేలిపారు.




# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ వి పి గౌతమ్ .



**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 28:** రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో నిర్వహించిన ఎ.ఎల్.ఎమ్.టి. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాలను ఎన్ఐసి ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో సహా తమ వివరాలను పొందుపరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కొత్తగూడెం ఆర్.డి.ఓ లు గణేష్, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అసైన్డ్ చేసిన స్థలం నిరుపయోగంగా ఉండటంతో తిరిగి స్వాధీనం







## అర్బన్ తహశీల్దార్ సి.హెచ్ స్వామి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** అసైన్డ్ చేసిన స్థలం నిరుపయోగంగా ఉండడంతో తిరిగి స్వాధీనం చేసుకుంటున్నట్లు ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి తెలిపారు. 1997, 2005 సంవత్సరాల్లో ఖానాపురం, వైఎస్సార్ కాలనీ, సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులకు ఒక్కొక్కరికి 144 చదరపు గజాల చొప్పున 439 మందికి ప్రభుత్వ స్థలాన్ని అసైన్డ్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అట్టి స్థలంలో అసైన్డ్ చేసిన వారు వుండకపోవడం, కొందరు అట్టి స్థలాలను మరొకరికి అమ్ముకోవడం జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని ఏ ఉద్దేశ్యం కోసం ప్రభుత్వం ఇచ్చిందో, దాని ప్రకారం ఇండ్లు కట్టుకొని నివాసం ఉండాలి కానీ, ఇతరులకు అమ్ముకోవడానికి వీలులేదని ఆయన అన్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా అసైన్డ్ చేసిన స్థలాలు నిరుపయోగంగా ఉండడంతో అట్టి స్థలాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గురువారం రెవిన్యూ, మునిసిపల్, పోలీసు అధికారులు అట్టి స్థలాల్లో ఉన్న 20 బేస్మెంట్లు, 20 షెడ్లను తొలగించి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ఇట్టి స్థలాలపై అభ్యంతరాలు ఉన్నవారు, తమ వద్ద నున్న ఒరిజినల్ పట్టాలతో ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ ని సంప్రదించాలని ఆయన అన్నారు

# అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం





**ఖమ్మం సూర్య బ్యూరో :** అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసుల సమిష్టి కృషి, సమాచార మార్పిడితో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏలూరు ఎస్పీ డి.మేరి ప్రశాంతి అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాలో అక్రమ రవాణా, చట్ట వ్యతిరేక కార్యకాలాపాలకు కట్టడి చేసేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం, ఏలూరు జిల్లాల పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏలూరు ఎస్పీ మేరి ప్రశాంతి, ఖమ్మం అడిషనల్ డీసీపీ లా%ండ%ఆర్డర్ ప్రసాద్ రావు, కల్లూరు ఏసీపీ రఘు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవిచందర్, న్యూజివీడు డిఎస్పీ లక్ష్మయ్య, సరిహద్దు పోలీస్ స్టేషన్ల సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు. సమావేశంలో పోలీస్ అధికారులు మాట్లాడుతూ అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు అక్రమ మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలన్నారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయం తో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించారు. రౌడీ షీటర్లు,గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని, సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# కారేపల్లి క్రాస్ రోడ్ చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం సూర్య బ్యూరో :** ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని కారేపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50



వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 %ఇ%7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

# ఎస్ ఆర్ స్పోకెన్ ఇంగ్లీష్ అకాడమీ ఇనిస్టిట్యూట్ కార్యాలయాన్ని ప్రారంభించిన 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్





**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం నగరంలో 23వ డివిజన్ పరిధిలో మిషన్ హాస్పిటల్ ఎదురుగా ఎస్ ఆర్ స్పోకెన్ ఇంగ్లీష్ అకాడమీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇన్స్టిట్యూట్ ను డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ గచేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది . తెలుగు ద్వారా ఇంగ్లీష్ చదవడం , వ్రాయడం , మాట్లాడటం , బేసిక్స్ నుండి నేర్పించబడును అని , 8వ తరగతి నుండి ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ మరియు మ్యాథ్స్ , ఫిజిక్స్ క్లాసెస్ చెప్పబడును అని , అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇంగ్లీష్ క్లాసెస్ ( గ్రూప్స్ , టెట్ , డి.ఎస్.సి ) , 9 నుండి 15 సంవత్సరాల పిల్లలకు సమ్మర్ స్పెషల్ క్లాసెస్ లో భాగంగా మెమోరీ టెక్నిక్స్ , స్పీడ్ రీడింగ్ టెక్నిక్స్ , మ్యాథ్స్ క్లాసెస్ నిర్వహించబడును అని ఇన్స్టిట్యూట్ మేనేజ్ మెంట్ నిర్వకులు కొలనుపాక శ్రీనివాసరావు ( ఎం.ఏ , ఎం.ఇడి ) , కొలనుపాక రమాదేవి డైరెక్టర్ కొత్తపల్లి సంధ్యారాణి ఎం.ఏ ( ఇంగ్లీష్ లైటరేచర్ ) తెలిపారు . కావున ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాథ్స్ ట్యూటర్ బి.రమాదేవి , జీ.వి.వి.ఎల్ నర్సింహా రావు, బండారు శ్రీనివాసరావు , తిరుమల శెట్టి జయ ప్రకాష్ , పరమేశ్వర రావు, బబ్బులు , లాలా , అక్బర్ , ఉమ్మనేని రాంబాబు , దాసరి నాగేశ్వరరావు, దాసరి శివ , మురళి , తాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఈ.ఓను సస్పెండ్ చేయాలి:-కొరకొప్పు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించిన తల్లాడ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)పై తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోనీ,సస్పెండ్ చేయాలని తెలంగాణా ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మల్సూర్ తండా పాఠశాల ఆవరణంలో పంచాయతీ భవన నిర్మాణం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని,ఒక ప్రభుత్వ మండల స్థాయి ఉద్యోగై వుండి, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటం క్షమించరాని నేరమని ఆయన అన్నారు.ప్రభుత్వ మండల స్థాయి విద్యాశాఖ అధికారై వుండి,జిల్లా విద్యాశాఖ అధికారులను,మండల స్థాయి అధికారులను తప్పు దోవ పట్టించే విధంగా ఈ చర్యలూ ఉన్నాయని తక్షణమే తల్లాడ మండల ఎం.ఈ.ఓ పై చర్యలు తీసుకొని,వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మండల స్థాయి లో నిబంధనలకు విరుద్ధంగా నడిచే ప్రైవేట్ స్కూల్స్ పైన చర్య తీసుకోవాల్సిన ఈ మండల విద్యాశాఖ అధికారి,మండలములో తనకు ఇష్టమైన కొన్ని ప్రైవేట్ స్కూల్స్ కు మద్దతు పలకటం,వాటి అభివృద్ధికి పాటుపడటం సిగ్గుమాలిన చర్య అని,ఇటువంటి ఎంఈఓలను ఉపేక్షించ కూడదని అన్నారు.రెండవ శనివారం,ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా మండలంలో కొన్ని ప్రైవేట్ స్కూల్స్ కు మద్దతు పలుకుతూ,ప్రభుత్వ సెలవు దినాల్లో స్కూల్స్ నడిచినా కూడా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో ఇట్టి ఎం.ఈ.ఓ స్థానిక బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేకి అనుకూలంగా వ్యవహరించిన సందర్భాలు ఉన్నాయని,వివిధ ఉపాధ్యాయ సంఘాలను టీచర్స్ను మద్దతుగా మార్చిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు.ప్రైవేట్ స్కూల్స్ కు అనుకూలంగా వ్యవహరిస్తూ,ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పంచాయతీ కార్యాలయం నిర్మించడానికి మద్దతు పలికినందుకు జిల్లా కలెక్టర్ చర్యలూ తీసుకోవాలని చెప్పిన దృష్ట్యా ,ప్రభుత్వా నికి, విద్యా శాఖకు చెడ్డ పేరు తెస్తూ,విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉండటంతో పాటు,బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తల్లాడ మండల ఎంఈఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ కొరకొప్పు చేశారు.

# కిరణ్ ఆశయాలను సాధించుదాం



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

ఆటో కార్మిక వీరుడు కిరణ్ ఆశయాలను సాదించుదాం సీఐ పుల్లయ్య ఎల్లండి బాబు ఐఎఫ్టియు జిల్లా నాయకులు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి కిరణ్ సంస్మరణ సభను వైరాలో విక్రమ్ భవనంలో 2024మార్చి 28 న ఐ ఎఫ్ టి యు వైరా ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు సివై పుల్లయ్య,ఎల్లదండి బాబు మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం కిరణం ఎనలేని సేవలు చేశారని, ఆటోరంగ చరిత్రలోనే కిరణ్ చెరగని ముద్ర వేశారని, మోటారు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పోరాటాలు నిర్వహించాడనిఅన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కొని జైలు పాలైన వెనకంజ వేయలేదని ధైర్యంగా ముందుకు సాగినాడని వారు అన్నారు. హైదరాబాదు రంగారెడ్డి సంగారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులలో కిరణ్ మొదటి వాడని, కార్మికులకు ఎంతో మేలు చేశాడని, కిరణ్ కిరణ్ లేని లోటు పోర్చలేనిదని కిరణ ఆశయాల సాధన కోసం కార్మికులందరు పోరాడాలని వారి పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, కుటుంబరావు, నరసింహారావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవకాశవాదులే పార్టీ విడుతున్నారు

**-పదవులు ఆశించి కాదు ప్రజాసేవకు రాజకీయాల్లోకి వచ్చా..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి28) రాష్ట్రంలో ఆకాశవాదులందరూ బీఆర్ఎస్ను విడుతున్న వారితో పార్టీకి నష్టం లేదని వైరా మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జీ బానోత్ మదన్‌లాల్ అన్నారు. గురువారం కారేపల్లి మండలంలో ఆయన పర్యటించారు. మూడుతండా, బోటితండా గ్రామాల్లో పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈసందర్భంగా కారేపల్లి క్రాస్‌రోడ్ జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పడిలేచిన కెరటంలా పార్లమెంట్ ఎన్నికలలో సత్తా చూపుతుందని ధీమా వ్యక్తం చేశారు.తాను పదనులు ఆశించి రాజకీయాల్లోకి రాలేదని ప్రజాసేవ కోసమే వచ్చానన్నారు.కార్యకర్తలు నిత్యం అందుబాటు ఉండి,ఏ ఇబ్బంది లేకుండా కాపాడుకుం టానన్నారు.తనకు వ్యాపారాలు,ఉద్యోగాలు లేవని ప్రజాసేవకే పూర్తి స్థాయిలో సమయం కేటాయిస్తానన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్,మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్,బీఆర్ఎస్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు,జడల వెంకటేశ్వర్లు,డొంకెన రవీందర్, ఎస్‌కె.గౌసుద్దీన్, పాటి రాంబాబు, సూరపురెడ్డి రవీందర్‌రెడ్డి, దారావత్ వికాస్,సైందు,బానోత్ రాజేష్, మాలోత్ స్వామి,చందు,గణితి సత్యనారాయణ,ముత్యాలరావు, భూక్యా మధు,రవికుమార్, శంకర్, బావుసింగ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

# ముదిగొండలో ఎండోమెంట్ బోర్డులు చెరువులో



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్**

ముదిగొండ మండల కేంద్రం శివారులోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చెందిన భూములును కొందరు ఆక్రమించారు. దేవాదాయ శాఖ అధికారులు కబ్జాలను గుర్తించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, వాటిని తొలగించి మరీ పొతం పట్టిస్తున్నరు. గతంలో ఆలయ భూముల్లో సంబంధిత అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను రాత్రికి రాత్రే మాయం చేశారు. కనపడకుండా పోయిన బోర్డులు గురువారం నాడు కోతల కుంట చెరువులో చేపలు పట్టే వాళ్లకు దొరుకుతున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న సొసైటీ డైరెక్టర్.. డేగల

**-కొన్న సాగుతున్న చేరికల పరంపర**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి28). మండలంలోని బీఆర్ఎస్ సొసైటీ డైరక్టర్ డేగల ఉపేందర్ గురు వారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంళో కాంగ్రెస్ లో పార్టీ చేరారు. సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్ బానోత్ హిరాలాల్, బానోత్ రాంమ్మూర్తి ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ డైరక్టర్ ఉపేందర్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డేగల ఉపేందర్‌తోపాటు మాజీ డీసీసీబీ డైరక్టర్ దారావత్ భద్దులాల్, యూత్ నాయకులు కల్తి అరుణ్‌కుమార్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసేవ చేయటానికి పార్టీలోకి వచ్చే వారిని అహ్వానిస్తామన్నారు. పార్టీ కోసం కష్టించిన కార్యకర్తను పార్టీ మరవదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కల్తి భద్రయ్య తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలి

## -తిమ్మిడి హనుమంతరావు

## -ఏ ఐ పి కె ఎం యస్ జిల్లా కార్యదర్శి డిమాండ్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పథకం ద్వారాపనులు చేసే వారి సంఖ్య జిల్లాలోనే గణనీయంగా ఉన్నదని,కరోనాకు ముందు జిల్లాలోనే 90 లక్షలకు పైగా పని దినాలను పూర్తి చేయగా, కరోనా సమయంలోనూ 60 లక్షలకు పైగా పని దినాలు పూర్తయ్యాయని అంతేగాక, రెండేళ్లుగా జిల్లాకు కేటాయిస్తున్న పని దినాల సంఖ్య తగ్గుతుందని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శివ లింగం , తిమ్మిడి హనుమంతరావు అన్నారు .అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ కమిటీ జనరల్ బాడీ ( సమావేశం) డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్కే జానీ అధ్యక్షతన సిపి ఐ(ఎంఎల్) మాస్ లైన్ విక్రమ్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కే ఎం ఎస్) ఖమ్మం జిల్లాఅధ్యక్షులు ఆర్ శివలింగం,కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు పాల్గొని పై విధంగా అన్నారు. జిల్లా అధికారుల




నిర్లక్ష్యం వలన ఈ ఏడాది పని దినాల సంఖ్య భారీగా తగ్గిందని. 2022, 23 లో ప్రభుత్వం జిల్లాకు 54 . 42 లక్షల పని దినాలు లక్ష్యంగా చేయాలని పని కోసం ఎదురుచూస్తున్న కూలీల సంఖ్య జిల్లాలో భారీగా ఉంటుందని అన్నారు. వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున మార్చి,ఏప్రిల్ నెలలో వీలైన పనులు పూర్తి చేయాలని, కూలీలు చేస్తున్న అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఉపాధి హామీ కూలీలకు అందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలి.

# విలేకరిపై జరిగిన దాడిని యూనిటీ ఆఫ్ మాల ఖండన

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మార్చి 28 ఖమ్మం నగరం ఆంధ్రప్రభ దినపత్రిక లో క్రైం రిపోర్టర్ గా పని చేస్తున్న" నల్లి శ్యామ్" పై రౌడీ మూకలు చేసిన దాడిని ఖమ్మం జిల్లా కమిటీ, యూనిటీ ఆఫ్ మాల టూ టౌన్ కమిటీ తీవ్రంగా ఖండించింది ఈదాడి చేసిన నిందితులపై చట్టరీత్యా కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు బుధవారం రాత్రి నల్లి శ్యామ్ తన విధులను ముగించుకొని ధంసలాపురం లోని తన ఇంటికి వెళ్తున్న సమయంలో కారుతో ఢీ కొట్టి కత్తులతో పొడవడానికి గద్దల ప్రవీణ్ మరో నలుగురు రౌడీ షీటర్లు ప్రయత్నించారని శవాన్ని మాయం చేస్తామని బెదిరించారని కమిటీ తెలిపింది ఈ విషయం పై శ్యామ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన పోలీసులు రౌడీ మూకల కారును వెంబడించి పాలేరు సమీపంలో ఇద్దరు రౌడీ మూకలను అదుపులోకి తీసుకున్నారని వారు తెలిపారు బోగస్ రుణాల పై నిజాలు



నిర్భయంగా రాసిన నల్లి శ్యాం పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పారిపోయిన మిగిలిన వారిని కూడా వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ దాడి సంఘటన పై జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు టూ టౌన్ యూనిటీ ఆఫ్ మాల కమిటీ అధ్యక్షుడు మోదుగు వేణు ప్రధాన కార్యదర్శి జమ్మి వీరబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ తురక నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షుడు చింతమాల సుందర్రా వు శ్యాం పై జరిగిన దాడి సంఘటనపై తక్షణమే స్పందించి నిందితులను శిక్షించాలని ముఖ్య నాయకులు అందరు డిమాండ్ చేశారు.

# బాండ్ల నగదు చెల్లింపులో జాప్యమెందుకు.....?

## -ఆర్టిసి కార్మికుల మనో భావాలతో ఆటాడుతున్న యాజమాన్యం

## -ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అప్పారావు

**ఖమ్మం సూర్య బ్యూరో...**

ఖమ్మం ఆర్టిసి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్షా పూరిత ధోరణి అవలంభిస్తుందని బాండ్లకు సంబంధించిన నగదు చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బాండ్ల చెల్లింపుకు సంబంధించి రూ. 281 కోట్లను విడుదల చేసి 40 రోజులు గడుస్తున్నా కార్మికులకు నగదు ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ అత్యవసర సమావేశం గురువారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాటి అప్పారావు మాట్లాడుతూ బాండ్ల చెల్లింపు విషయంలో ప్రభుత్వ వైఖరికి భిన్నంగా ఆర్టిసి యాజమాన్య వైఖరి ఉందని కొంత భాగాన్ని సీనియార్టి ప్రకారం చెల్లిస్తామని చెప్పినా ఒక్క పైసా కూడా చెల్లించలేదన్నారు. ఎందుకు చెల్లించడం లేదో యాజమాన్యం కార్మికులకు తెలియజేప్పాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కార్మికుల మనోభావాలతో యాజమాన్యం ఆటలాడుతుందని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అప్పారావు పిలుపునిచ్చారు. యాజమాన్యం స్పందించక పోతే ఆందోళనను ఉధృతం



చేస్తామన్నారు. తొలిదశలో డిపో మేనేజర్లకు వినతి పత్రాలు అందజేస్తామని అప్పటికి యాజమాన్య వైఖరిలో మార్పు రాకపోతే ఆందోళన చెపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు డి. జగన్నాథం, వి. బుచ్చిబాబు, ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపోల అధ్యక్ష, కార్యదర్శులు గోపాలరావు, నాగులమీరా, రఘురాం, రాంబాబు, ఆర్. నాగేంద్రసింగ్, కె. నాగభూషణరావు, రాయప్ప, సుందరం, రమణారావు, మధు, పవన్, లాజర్, హరినాథ్ బాబు, రమాదేవి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు

## - డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ :

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**

**మార్చి (27) :**





పట్టణంలో గల యుపిఎస్ రోడ్ లో నివసిస్తున్న శీలం శ్రీనివాసరావు దశ దిన కార్యక్రమంలో సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, పసుమర్తి , యాస శ్రీకాంత్, పసుపులేటి శ్రీనివాసరావు, శీలం నరసింహారావు, శీలం వినోద్, శీలం శ్రీనివాసరావు చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ యువ నాయకులు, యాసా శ్రీకాంత్, తురాబలి, పొన్నూరు వెంకటేశ్వరరావు, మేకల సాంబశివరావు, తోట సుబ్బారావు, నల్లగట్ల కిషోర్ బాబు,బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, నోటి కృష్ణారెడ్డి, ఆళ్ళ నరసింహారావు, ఈసూబ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు విరివగా పాల్గొన్నారు.

# సట్టు చంద్రమ్మ పార్థివదేహానికి నివాళి.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన చింతకాని మండల బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు మాతృమూర్తి సట్టు చంద్రమ్మ బుధవారం రోజు మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కూరపాటి తీరీష, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, చింతకాని మండల హెడ్ కోటర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్, బొప్పారం గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అలీమ్, షేక్ ఆదం సాహెబ్,చిర్ర.సుబ్బయ్య , పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వృద్ధి రాజు రవిచంద్ర...



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూ వరులు ముద్దు విశ్వనాథ్-పల్లవిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎంపీ రవిచంద్ర సన్నిహితులు, ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ తమ్ముడు విజయ్ కుమారుడు విశ్వనాథ్ పెళ్లి పల్లవితో హైదరాబాద్ నాగోలులోని కళ్యాణలక్ష్మీ ఫంక్షన్ హాలులో గురువారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ వద్దిరాజు తన మిత్రుడు చురుకంటి శ్యాంసుందర్ రెడ్డితో కలిసి హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛమిచ్చి ఆశీస్సులు అందజేశారు, వినోద్,విజయ్, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్.సి.యం లో ఘణంగా గురుత్వస్థాపన,వేడుకలు





**-ఆర్.సి.యం విచారణ గురువు యాకోబు**

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్ (ఆర్ సిఎం) పునీత పౌలు, పేతురు దేవాలయంలోని 12 మంది క్రైస్తవ భక్తులకు (శిష్యుల) పాదాలను కడగడం, గురుత్వ స్థాపన (గురువుల పండుగ) కడరా భోజనం (శిష్యులతో చివరి కలయిక) ప్రేమాగ్ని, దివ్య సత్ప్రసాదం స్థాపించడం పలు పవిత్ర సాంఘ్యాలను పవిత్ర గురువారం రోజు రాత్రిన నిర్వహించడం జరిగిందని, ఆళ్లపల్లి ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ యాకోబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఆర్ సియం చర్చిల్లోని, దేవాలయాల్లో పవిత్ర గురువారం అర్ధరాత్రి పలు సాంగ్యాలను ఆర్.సి.యం క్రైస్తవ భక్తులు గురువులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రపంచ సర్వ మానవాళి పాపుల పరిహార్ధమై, కలవరి సిలువలో బలి యాగానికి ముందు 12 మంది శిష్యులతో చివరి కలయిక, పాదాలను కడిగి, గురువుల గురుత్వాన్ని గుర్తుచేస్తూ, గొర్రెపిల్ల బలి యాగాన్ని, అప్ప ద్రాక్షరసాల్లో స్వయంగా ఏసుప్రభువు రక్తాన్ని, శరీరాన్ని భుజించాలని, పానాన్ని సేవించాలని క్రీస్తు భగవానుడు లేఖనాల్లో ప్రవచించిన తరహాలో గురువులు క్రీస్తు ప్రభువు స్థానంలో ఉండి, క్రైస్తవ భక్తులకు, విశ్వాసాలను దృఢపరిచే విధంగా బోధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతాల్, దామరిస్, స్వర్ణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు కరకపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, ఉపదేషులు కిరణ్, నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇందుకుమార్, మహిళా నాయకులు పరమ సులోచన, రుక్మిణి, అన్నపూర్ణ, లలిత, జయమ్మ, రాజీ, మంగ, సునీత, యువకులు రమేష్, బాబురావు, చిన్నచారి, మోహన్రావు, శివాజీ, బన్నీ, సంజయ్, ఉదయ్ జీవన్, భరత్ చంద్ర (జోజి), సందీప్, నవీన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్సిలో అమ్మకోసం సేవలు ప్రారంభం...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రభుత్వం గర్భిణీ మహిళలు ప్రసవం అనంతరం వచ్చే సమస్యల చికిత్స కోసం అమ్మ కోసం సేవలు ప్రారంభించిందని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియంక తెలిపారు. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మకోసం సేవలు వైద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు ప్రసవం అనంతరం వచ్చే సమస్యల గురించి అవగాహన కల్పించారు. పీహెచ్సీలో అమ్మ కోసం క్లినిక్ ప్రతి గురువారం ఏర్పాటు చేయడం జరుగుతుందని, సమస్యలు ఉన్న మహిళలు వైద్యం చేయించుకోవచ్చు తెలియజేశారు. అమ్మ కోసం క్లినిక్ ను సమస్యలున్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, ఎస్తర్ రాణి, కృష్ణయ్య, శారారాణి, సుశీల, ప్రేమలత, లక్ష్మి, వాణి, జ్యోతి, నాగజ్యోతి, హారిక, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మండలం శివారు గ్రామమైన లలితాపురం లో కాంపాటి రామారావు కుమారుడి వివాహ మహోత్సవానికి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో వెంకటనారాయణ కుమారుడి వివాహ మహోత్సవానికి, స్థానిక పట్టణంలోని అయితే ఫంక్షన్ హాల్లో ఆటోమొబైల్ నాగేశ్వరరావు కుమారుడి వివాహ మహోత్సవానికి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 22 వ వార్డు కౌన్సిలర్ అంకపాటి నవీన్ కుమార్, ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవి, మోటార్ డ్రైవింగ్ స్కూల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**-ఇల్లందు లేక్ వ్యూ పార్కులో ఐపీఎల్ క్రికెట్ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.**

ఇల్లందు పట్టణంలోని ఇల్లందులపాడు చెరువు వద్దగల లేక్ వ్యూ పార్క్ లో ఐపీఎల్ క్రికెట్ అభిమానులు సాయంత్రం వేళ ఆహ్లాదకరంగా ప్రతి ఒక్కరు చూసేందుకు వీలుగా పెద్ద ప్రొజెక్టర్ ను ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు గురువారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటికి క్లోరిన్ పరీక్షలు తప్పనిసరి

**- ఎంపీడీఓ రామకృష్ణ**

పినపాక సూర్య (మేజర్ న్యూస్)-రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకుల నుండి ఇళ్లకు సరఫరా చేసే నీటికి క్లోరిన్ పరీక్షలు తప్పనిసరి అని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ ఆధ్వర్యంలో సెక్రటరీలతో సమావేశాన్ని పినపాక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. క్లోరిన్ పరీక్షలు నిర్వహించే కిట్లను ప్రతి సెక్రటరీకి అందజేశారు. ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ సిబ్బంది ప్రవీణ్, వెంకట్ సెక్రటరీలకు పరీక్ష చేసే విధానాన్ని వివరించారు. వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ వాటర్ కలిపిన తర్వాత ట్యాంకు వద్ద, మధ్య ఇంటి వద్ద, చివరి ఇంటి వద్ద ట్యాంకుల నుండి అందించే నీటి పరీక్ష చేయాలని అన్నారు. పీహెచ్ విలువలను మారే రంగులను ప్రయోగపూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, సూపరిండెంట్ శ్రీనివాసరావు, సెక్రటరీలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## గద్దెనెక్కిన దూలుగొండ తల్లి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-ఈసం వంశీయుల ఆరాధ్య దైవమైన దూలుగొండ తల్లిని వనం నుండి ఆదివాసి సాంప్రదాయాలతో డోలీల చప్పుల్ల నడుమ గురువారం గద్దెలపై ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం హోలీ పున్నమి అనంతరం వచ్చే బుధ, గురు, శుక్రవారాలలో ఈసం వంశీయులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల పరిధిలోని రోల్లగడ్డ గ్రామంలో దూలుగొండ జాతరను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే గురువారం సమీపంలోని దూలుగొండ గుట్ట నుండి దేవతను ఆదివాసి సాంప్రదాయాలతో గద్దెలపై ప్రతిష్టించారు. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకున్న అనంతరం సాయంత్రం వన ప్రవేశం ద్వారా జాతర తంతు ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు, ఈసం వంశీయులు ఈసం కృష్ణ, ఈసం సమ్మయ్య, ఈసం రామ్మూర్తి, ఈసం పాపారావు, ఈసం కృష్ణ, వెంకట నారాయణ, మల్లయ్య, బిక్షం, సాంబయ్య, జోగయ్య, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పల్టీకొట్టిన ట్రాలీ ఆటో -ముగ్గురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామం వేలేరులో గురువారం ఉదయం ట్రాలీ ఆటో అదుపుతప్పి పల్టీకొట్టిన సంఘటనలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బూర్గంపాడు మండల కేంద్రం సమీపంలోని ఆంధ్రా సరిహద్దున ఉన్న వేలేరు ప్రాంతంలో అటుగా వస్తున్న ట్రాలీ ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలు అయినాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రులను గ్రామస్తులు హుటాహుటీన బూర్గంపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

## గిరిజన పుజారుల సమస్యలు పరిష్కరించండి

**దేవదాయ శాఖ కమిషనర్ ను వేడుకున్న మద్దిశెట్టి సామేలు.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లెందు మండలంలోని వీరపురం గ్రామంలో సీతా రాముల వారి గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేసే విషయంలో జాప్యం చేయొద్దని, గత 20 ఏళ్లుగా గుడి నిర్మాణం ఆగిపోయి ఉందని దేవదాయ శాఖ ఎండోమెంట్ నుండి 15 లక్షల రూపాయలు మంజూరు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామేలు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ను గురువారం వేడుకున్నారు. హైదరాబాదులోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ను కలిసిఇచ్చిన వినతిపత్రాన్ని విలేకరులకు చూపించారు. రాష్ట్రం మొత్తంలో ఉన్న గిరిజన పుజారులకు నెలసరి వేతనాలు అందక ఆర్థికంగా నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుభూతితో రాష్ట్రంలో ఉన్న గిరిజన పూజారులందరికీ నెలసరి వేతనాలు మంజూరు చేయాలని కమిషనర్ను కోరడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధరావత్ బాలాజీ నాయక్, ధరావత్ రామదాస్, పలగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీదేవి జాతర.

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-జోగ వంశీయుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీదేవి జాతర ముత్తాపురం పంచాయతీ పరిధిలోని తూరుబాక గ్రామంలో రెండవ రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. దేవతామూర్తుల ఊరేగింపు, గంగా స్నానం, దేవత నాట్య ప్రదర్శన కార్యక్రమాలు ఆదివాసీ సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించారు. నేడు శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై లక్ష్మీదేవి కృపను పొందాలని జాతర నిర్వాహకులు కోరారు. మండల పరిధిలోని జామరగూడెం గ్రామానికి చెందిన పాయం సుధాకర్ తన సొంత ఖర్చులతో జాతర నిర్వాహకులకు 27 టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు అతనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు జోగభద్రయ్య, జోగ పోతయ్య, జోగకృష్ణ, జోగా రాంబాబు, దమ్మయ్య, పోతయ్య, రమేష్, మల్లేష్, నాగేశ్వరరావు, నరసింహారావు, ప్రభాకర్,బాబు, ఎదలపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు భానుమతి దంపతుల పెళ్లిరోజు సందర్బంగా మహ అన్నదానం..





### అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కొ ఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు భానుమతి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామ సమీపంలో ఉన్న రంగనాధ స్వామి ఆశ్రమం వద్ద మహ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలో ఉన్న మందలపల్లి, మల్కారం, ముష్టిబండ, గ్రామాలలో ఉన్న వృద్దులకు, వికలాంగులకు మహ అన్నదానం నిర్వహించారు అనంతరం మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ల వద్ద చిన్న పాటి గుడిసె వేసుకొని నివాసముంటున్న పేద కుటుంబానికి వంట సామాగ్రి ని వితరణ చెసి ఆర్థిక సహాయం అందించారు ఈ క్రమంలోనే వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు భానుమతి దంపతుల ప్రతి పెళ్లి రోజుకు ఏదో ఒక ప్రజల కు ఉపయోగ పడే కార్యక్రమం చేయడం ఆ దంపతులకు ఆనవాయితీగా వస్తుంది ఈ దిశలోనే దారా మల్లికార్జునరావు నిత్యం ప్రజలతో సంబందాలు కలిగి ప్రజా సమస్యల పరిష్కారం లో ముందుండే దారా ఎవరికి ఏ కష్టం వచ్చిన స్పందించి సహాయ సహకారాలు అందించడం ఆయన బలహీనత మంచితనం, మానవత్వంతో ఎదుటివారిని ఇట్టే కట్టిపడేసే దారా మల్లికార్జునరావు ఆయన సతీమణి భానుమతి సహకారం, వారు చూపించే ప్రేమ వచ్చల్యం కారణమని దారా..తెలిపారు ఆయన చిన్ననాటినుండే ఎదుటివారికి సహాయ సహకారాలు అందించడంలో ముందుండి ప్రజల మన్ననలు పొందేరు ప్రజా శ్రేయస్సు కోరే వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు భానుమతి దంపతులు ఆయురారోగ్యాలతో నిత్యం సంతోషాలతో ఉండాలని ఆశిద్దాం..

# పినపాక ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు



పినపాక సూర్య (మేజర్ న్యూస్)–పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కారును గురువారం పోలీసులు, ఎన్నికల టీం అధికారులు ఈ.బయ్యారం చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పినపాక మండలంకు తన వాహనంలో ఎమ్మెల్యే వస్తుండగా ఈ బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ఎన్నికల అధికారులు నిలిపి క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.పోలీసు అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే సహకరించారు.పోలీసుల విధులకు, ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా వాహన తనిఖీకి ఎమ్మెల్యే పాయం సహకరించారు. పోలీసుల పనితీరుపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. వారికి అభినందనలు తెలిపారు. ఇదే స్పూర్తితో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.టీం కొమరం లక్ష్మణ్ రావు, రమేష్, కేశవరావు, సి.ఆర్.పి.యఫ్ డి.ఎస్.పి విశాలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలి

**– హాజరు శాతం తప్పనిసరి**

**– మెట్ల సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ**



పినపాక సూర్య (మేజర్ న్యూస్)–ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్షం చేస్తే సహించేదని పినపాక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. గురువారం పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఉపాది హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో, టీఏ, మెట్లు సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతోందన్నారు. గ్రామాల వారీగా ఉపాధి పనులకు ఎంత మంది వస్తున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి, ఉపాధి పనులు నాణ్యతతో చేయించాలని సూచించారు. కూలీ డబ్బులు పెండింగ్‌లో ఉంచకుండా సక్రమంగా చెల్లించాలన్నారు. హాజరు శాతం కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. కొలత పద్ధతి ఆధారంగా ఉపాధి హామీ కూలీలకు నగదు చెల్లిస్తారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపిఓ వీరభద్ర స్వామి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# వేసవికాలం తస్మాత్ జాగ్రత్త

**గర్భిణీలకు బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించండి..**

**పాల్వంచ ఐసిడిఎస్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓ... రేవతి**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )–**
వేసవి కాలనీ దృష్టిలో ఉంచుకొని హాయ్ అంగన్వాడి పరిధిలో ఉన్న గర్భిణీలు బాలింతలు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే బాధ్యత అంగన్వాడి ఉపాధ్యాయుల పైన ఉందని పాల్వంచ ఐసిడిఎస్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓ రేవతి అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండలం రేగళ్ల సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి ఉపాధ్యాయులు వేసవికాలంలో గర్భిణీలకు బాలింతలకు ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేసి వారి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించాలని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యం పెంపొందించే దిశగా తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల శ్రద్ధ వహించే విధంగా దృష్టి సారించాలన్నారు. ఎండ తీవ్రత ఉన్న సమయంలో వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే అంగన్వాడి కేంద్రాలకు పోష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని గర్భిణీలు బాలింతలు తీసుకునే పోషక విలువలతో కూడిన ఆహారం వారి ఆరోగ్యం పెంపొందించే విధంగా దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ అశోక కుమారి అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# పేట కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షునిగా తమ్మిశెట్టి పోశి




అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడుగా తమ్మిశెట్టి పోశిని నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ నందు మండల సేవా అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా పోసి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించినందుకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను చిత్తశుద్ధితో పార్టీ ఆదేశాలను అనుసరించి కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నందున రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని పోసి అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్‌రావుకు, జిల్లా అధ్యక్షుడు కేశ బోయిన నరసింహారావుకు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదుమూరు కోటేశ్వరరావుకు, నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్‌లకు ఈ సంరద్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పాయం అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే పాయం

**-పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం**
**-పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా కోట్ల నిధుల ప్రవాహం**
**-రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ అభ్యర్థి బలరాం నాయక్ దే విజయం**



పినపాక సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నారు. ఎమ్మెల్యే పాయం రాకతో పినపాక మండల దశ మారిందని తెలిపారు. నిధుల వెంట నిధులు తెస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. పినపాక మండలంలో ఇప్పటివరకు సీఎం గ్రాంట్ నుండి 10 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ నుండి 10 కోట్లు, బూర్గంపాడు నుండి దుగ్గినపల్లి వరకు ప్రధాన రహదారి మరమత్తులను నిర్వహించేందుకు 7 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేపించారని అన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పథకాలు అందుతున్నాయన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషితో పార్లమెంటు ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిస్తామన్నారు. పాయంమంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటే పాయమని కొనియాడారు. పినపాక నియోజకవర్గంలో పాయం కృషితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ ను పినపాక నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించబోతున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, గట్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కృష్ణంరాజు, బండారు సాంబయ్య, తోకల కేశవులు, ఎస్టి సెల్ అధ్యక్షులు యలం బుజ్జిబాబు, వారా శంకర్, కొండేరు సంపత్, టైలర్ శంకర్, అచ్చ నవీన్, కొంపల్లి నగేష్, బండారు రామచంద్రయ్య, తాళ్లూరి కాంతారావు, బాలకృష్ణ, మొదలైన వారు పాల్గొన్నారు.

## మద్యం, నాటుసారా, గంజాయి దిగుమతికి అడ్డుకట్ట వేయాలి

**సరిహద్దు రాష్ట్రాల అధికారులతో సమీక్షా సమావేశం -ఉమ్మడి జిల్లా ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్ జనార్ధనరెడ్డి**





బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణకు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి మద్యం, నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా జరగకుండా ఉండేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్ జనార్ధనరెడ్డి అన్నారు. గురువారం సారపాక ఐటీసీ పిఎస్పిడి మయూరి క్లబ్ లో జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్ రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వద్ద అధికారులతో కలిసి చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి ఉమ్మడిగా దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎన్నికల దృష్ట్యా పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మద్యం, గంజాయి, నాటుసారా తరలించకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించుకుంటూ ఉమ్మడిగా దాడులు నిర్వహించి వీటిని అరికట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గణేష్, ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్యచంద్రావు, ఏలూరు, సుక్మా, బీజాపూర్, కొత్తగూడెం జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రామకృష్ణ, గజేందర్, రాథోడ్, రాహుల్, కరంచంద్లతో పాటు భద్రాచలం సీఐ రహీమున్నీసాబేగం, కొత్తగూడెం డీటీఎఫ్ సీఐ సాంబమూర్తి, జంగారెడ్డిగూడెం, చింతలపూడి ఎస్ఈబీ సీఐలు పట్టాభి, ప్రసాద్, ఎస్సైలు అల్లూరి సీతారామరాజా, సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**-నిరుద్యోగులపై ఆర్థిక భారం మోపడం సరైనది కాదు**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి**



అశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్ )- టెట్ పరీక్ష అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెనుబారం పడుతుందని. ప్రభుత్వం తక్షణమే టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలని, ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, డిమాండ్ చేశారు. గురువారం అశ్వాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200లు ఉండేది రెండు పేపర్లు రాస్తే రూ.300లు ఉండేది. కానీ ఇప్పుడు ఒక పేపర్ రాస్తే రూ.1000లు రెండో పేపర్ రాస్తే రూ.2000లు ఫీజు పెట్టడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఎన్నికల హామీలకు విరుద్ధంగా టెట్ పరీక్షకు అధిక ఫీజు పెట్టడం సరికాదన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధిక ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థిక భారంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పాత ఫీజులు తీసుకోవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లు కూడా నిరుద్యోగులు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని, దీనివల్ల నిరుద్యోగులపట్ల ప్రయాణ భారం తగ్గుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని సూచించారు.

## పశువులకు గాలికుంటవ్యాధి సోకకుండా టీకాలు వేయించాలి

**-పశుసంవర్ధక శాఖ ఏడి అరుణ**

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)-గురువారం పశువులకు గాలికుంట వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో సుమారు 300 పశువులకు టీకాలు వేయడం జరిగిందని పశుసంవర్ధక శాఖ ఉమ్మడిజిల్లా అడిషనల్ డైరెక్టర్ అరుణ తెలిపారు.మండల పరిధిలోని చింతొల్ల గుంపు గ్రామంలో టీకా కార్యక్రమం అనంతరం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారిని అరుణ వైద్యులు సంతోష్ మాట్లాడుతూ రైతులు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పశువుల ఆరోగ్యం కాపాడుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఆరు నెలల నుండి సంవత్సరం లోపు దూడలకు రక్త నమూనాలను సేకరించడం జరిగిందని పశువులకు ఎటువంటి వ్యాధి లక్షణాలు కనిపించిన స్థానిక పశు వైద్యశాల ను సంప్రదించి వ్యాధి నివారణకు వైద్యం చేయించాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ సంతోష్ , పశు గణన సహాయకుడు రోళ్లకంటి రమేష్ బాబు, గోపాల మిత్రలు సయ్యద్ యూనిస్ పాషా, కొమరం నారాయణ, గోగ్గల సుజాత మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.





## కోడి వారి వివాహ వేడుకలో పాల్గొన్నఅయోధ్య

అశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం కె వి ఆర్ పుంక్షన్ హాల్ నందు నెల్లిపాక సొసైటీ డైరెక్టర్ కోడి వెంకన్న - వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు ప్రశాంత్ కుమార్ - అనూష వివాహ వేడుకలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ వేడుకలకు సిపిఐ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ సైరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు, మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,సిపిఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్,సిపిఐ అశ్వాపురం మండలం సహాయ కార్యదర్శిలు, దంతాల జగదీష్, దండి నాగేశ్వరరావు, సర్వ కృష్ణ, కమటం సౌభాగ్య,తదితరులు పాల్గొన్నారు.



### సిపిఎం మండల కార్యదర్శిగా మచ్చ రామారావు ఏకగ్రీవంగా ఎన్నిక



చర్ల , సూర్య (మేజర్న్యూస్)- చర్ల మండలం బిఎస్ రామయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం మచ్చ రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా సెక్రటరీ కామ్రేడ్ అన్నవరపు కనకయ్య . నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ వెంకటేశ్వర్లు చర్ల మండల ఇన్చార్జి కె బ్రహ్మచారి ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల పార్టీ సెక్రటరీగా ఉన్న కారం నరేష్ రిలీవ్ అయినందువలన నూతన మండల కార్యదర్శిగా మచ్చారామారావుని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజేపి ని ఒడించటమే సీపీఎం కర్తవ్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. నూతన కార్యదర్శిగా ఎన్నికైన మచ్చ రామారావు ను అభినందించారు. కార్యకర్తలందరూ ఐక్యంగా ప్రజా సమస్యల కోసం పనిచేయాలని సూచించారు. కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ పెరుగుదల కోసం పనిచేయాలని కోరారు.ని సమావేశంలో మండల కమిటీ సభ్యులు కారం నరేష్, బందెల చంటి, పొడుపు గంటి సమ్మక్క, పామర్ బాలాజీ సింగ్, శ్యామల వెంకట్, తాటి నాగమణి, దొడ్డి హరినాగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా భద్రగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక.



### -అధ్యక్ష కార్యదర్శులుగా కే దామోదర్ రావు, సలీమ్

భద్రాచలం ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో తెలంగాణ భద్రగిరి ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నిక బుధవారం నాడు తెలంగాణ టూరిజం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ భద్రగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కే. దామోదర్ రావు (ప్రతి ఉదయం), ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె .రహీమ్(పలకరింపు), కోశాధికారిగా ఎస్. ఋషి కుమార్(నేటిసూర్య), ఉపాధ్యక్షులుగా బి. నాగేశ్వరరావు(మన నేటి తెలంగాణా), సహాయ కార్యదర్శిగా సీతా రామయ్య( తెలుగునాడు),కె. చరణ్ ప్రసాద్ ( కొమరం భీం),లను ఎన్నుకున్నారు.నూతనంగాఎన్నుకోబడిన కె. దామోదర్ రావు నిరు పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరించారు.. అలాగే తోటి విలేకరులకు వెన్ను దన్నుగా ఉంటూ వారి సంక్షేమ ఫలాలు అందించడంలో ముందున్నారు. కాగా కార్యవర్గ సభ్యులుగా టీ మధుకర్ (వీఎస్ 9 మీడియా), ఎంపిడిఆర్ చంద్రశేఖర్ (పీపుల్స్ లీడర్ ),జి సంపత్ కుమార్ (టీ మీడియా), సుధాకర్ (భారత శక్తి) ,పిచ్చయ్య నాయుడు (యాదాద్రి) ,రాఘవ శర్మ (జన జ్యోతి) వారపత్రిక లను సభ్యులుగా ఎన్నుకున్నారు.

# మా భూములు లాక్కుంటే ఊరుకునేది లేదు- కాచనపల్లి గిరిజన ప్రజలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములలో అటవీ శాఖ అధికారులు ట్రెంచులు కొట్టి జెండాలు కడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఆదివాసి గిరిజనులంతా ఏకమై అటవీ శాఖ అధికారులపై పోరాటానికైనా సిద్ధమని తమ జీవనాధారమైన భూములను వదిలే ప్రసక్తే లేదని మండల పరిధిలోని కాచనపల్లి గ్రామ గిరిజన రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కాచనపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనాదిగా సాగు చేసుకుంటున్నా భూములకు సర్వే నిర్వహించి కొంతమందికి పట్టాలు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిగిలిపోయిన పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఎన్నికల హామీలో పొందుపరచగా ఎంతో ఆశతో ఆ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో తీసుకురాగా మిగతా భూములకు పట్టాలు వస్తాయని గంపెడ ఆశతో ఎదురుచూస్తున్న క్రమంలో అటవీ శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తాము సాగు చేసుకుంటున్న భూములలో ట్రెంచులు కొట్టి జెండాలు పాతి స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాచన పల్లి రేంజ్ పరిధిలో పనిచేసే అటవీశాఖ అధికారులు తమ సామాజిక వర్గానికి చెందిన రైతుల వద్ద ముడుపులు తీసుకుని వారి భూములకు నష్టం వాటిల్లకుండా ఆదివాసి పేద ప్రజల మైన తమ భూములను మాత్రమే లాక్కొని తమను నిరాశ్రయులను చేయటానికి పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి తమ భూములు తమకే చెందేలా చర్యలు తీసుకొని తమను కాపాడాలని వేడుకున్నారు.సమావేశంలో బాధిత రైతులు కాచనపల్లి మాజీ సర్పంచ్ పూనెం సౌజన్య, పూనెం రవి, గొగ్గల రామయ్య, పూనెం రామయ్య, పోలే బోయిన బాబురావు, కోరం శ్రీను, పూణెం భుజంగరావు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మండలంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మండలంలోని గాండ్లగూడెం గ్రామంలో తేజావత్ రాము-లలితల కుమార్తె సునీలియా-మంగారావుల వివాహ వేడుకకు హజారైన జారె నూతన దంపతలను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన మూడు రామారావు కుటుంబాన్ని పరామర్శించి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటించిన ఆయన పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జారెకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. చిన్నారులో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి, జూపల్లి ప్రమోద్, చిన్నంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా " లక్కినేని "



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణ%శీ%లో గురువారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా లక్కినేని సత్యనారాయణకు 108 ఓట్లు పోలవగా అనుబ్రోలు రాంప్రసాద్ రావుకు 102, టి. శివారెడ్డికి 10,ఎన్వి. రాజేష్ కు 03 ఓట్లు, ప్రధాన కార్యదర్శి పదవికి ఎమ్మెస్సార్ రవిచంద్ర కు 173 ఓట్లు రాగా పి. శ్రీనివాసరావుకు 50 ఓట్లు పోలయ్యాయి. 123 అధిక ఓట్లు రాగా ఎమ్మెస్సార్ రవిచంద్ర గెలుపొందారు. మహిళా రిప్రజెంటేటివ్ పోటీలో నల్లమల్ల ప్రతిభకు 141 రాగా ఎస్కే. షాజహాన్ పర్వీన్ కు 78 ఓట్లు రాగా 62 ఓట్ల మెజార్టీతో నల్లమల ప్రతిభ గెలుపొందగా, ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉపాధ్యక్షుడిగా తోట మల్లేశ్వరరావు,సహాయ కార్యదర్శిగా సందుపట్ల ప్రవీణ్, కోశాధికారిగా అరకల కరుణాకర్, లైబ్రరీ సెక్రెటరీగా ఎస్కే సాధిక్ పాషా ,ఆటలు సాంస్కృతిక కార్యదర్శిగా ధూళిపాల రవికుమార్ క్రితమే ఎన్నికయ్యారు పాటకులకు విదితమే. ఎన్నికల అధికారిగా పలివెల గణేష్ బాబు, అసిస్టెంట్ ఎలక్షన్ ఎన్నికల అధికారులుగా గాదే సునంద, పాండురంగ విటల్, షేక్ అంకుష్ భాష లు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు లక్కీనేని గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామీణ వైద్యుల నూతన కమిటీ ఎన్నికలు

### -నూతన అధ్యక్షులుగా తాళ్లూరి రంగారావు

చర్ల ,సూర్య (మేజర్ న్యూస్ )-చర్ల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మండల పరిధిలోని గ్రామీణ వైద్యులు హాజరయ్యారు.గ్రామీణ వైద్యులు ఎదు ర్కొంటున్న సమస్యల పై చర్చించారు.మండల కమిటీ సమయం ముగిసి నందున నూతన కమిటీని సభ్యుల ఆమోదం ఏర్పాటు చేసారు.సంఘం జిల్లా నాయకులు పందిళ్ళపల్లి వెంకట శ్వర్లు,కొప్పుల.రాంబాబు,పోచం.అంనంరాముల ఆధ్యర్యంలో నూతన కమిటీని ఎన్నిక జరిగింది.ముందుగా జిల్లా నాయకులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మండల మాజీ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లులను మండల కమిటీ సభ్యులు అందరూ శాలువాకప్పి సత్కరించారు.మండల గౌరవ అధ్యక్షులు,బి.యోహాన్ వాడపల్లి విజయ సారధి,గౌరవ సలహాదారులు,మరియు జిల్లా నాయకులు కొప్పుల రాంబాబు నూతన మండల అధ్య క్షులు గా తాళ్లూరి రంగా రావు,ఉపాధ్య క్షులు దాగం.శ్రీనువాసరావు,పూసం.సాంబశివరావు, పి.మురళి ప్రధాన కార్యదర్శి వై.శ్రీను జాయింట్ కార్యదర్శి.ఎస్. మహేష్,ఎం.రమేష్, కోశాధికారి కిరణ్ కుమార్,కార్యదర్శిగా సిహెచ్ కృష్ణ, జి సతీష్,కార్యవర్గ సభ్యులు వి.కృష్ణార్జు నరావు,ఎం.వెంకటేశ్వర్లు,విష్ణు,సందీప్, ఎం.రాజులను సభ్యులు ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాళ్లూరి రంగారావు, కార్యదర్శి వై శ్రీనులను నూతన కమిటీని శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించా రు.ఈ కార్యక్ర మంలోమండల పరిధిలోని గ్రామీణ వైద్యులు సంక్షేమ సంఘం సభ్య లు అందరూ హాజరయ్యారు.





## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి-ఏఎస్ఐ వెంకటరెడ్డి

ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-వాహన దారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని స్తానిక ఎ ఎస్ ఐ వెంకటరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వాహనదారులకు అవగాహన సదస్సును ఏర్పాటుచేయడం జరిగింది ఈ సంధర్భంగా ఏఎస్ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,అతివేగం తగ్గించాలని ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే ప్రమాదాల కొని తెచ్చుకోవడమే నని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది వెంకట్ శ్రీను, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరగాళ్ల మరో మాయాజాలం

### -అమాయకుల పేరుతో బ్యాంకు ఖాతాలను తెరిచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

### -సంభందం లేని వ్యక్తులకు తమ గుర్తింపు కార్డులను గానీ,బ్యాంకు ఖాతా వివరాలు గానీ తెలుపవద్దు -ఎస్పీ రోహిత్ రాజ్



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ఇతర దేశాలు , రాష్ట్రాల నుండి సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల నగదును కాజేస్తూ సైబర్ నేరగాళ్లు విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. సైబర్ నేరాలకు నేరగాళ్లు ముందుగా కొంతమంది అమాయకుల పేర్ల మీద బ్యాంకు ఖాతాలను తెరిచి,సైబర్ నేరాల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును ఆ ఖాతాలలో జమ అయ్యేలా చేస్తున్నారు.దర్జాగా ఒక ప్రాంతంలో కూర్చొని స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అమాయకులకు మెసేజ్ లు,ఫోన్లు చేస్తూ అత్యాశకు గురిచేస్తూ వారి బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును సులభంగా కాజేస్తున్నారు.కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల పేర్లతో బ్యాంకు ఖాతాలను తెరిచి,వారికి తెలియకుండానే వారి అకౌంట్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును ఇటీవల ఇల్లందు పోలీసులు రట్టు చేశారు.గతంలో ఇదే తరహాలో ఆన్లైన్ మోసాలకు పాల్పడిన అశోక్ గుప్తా , సుధాకర్ లపై హైదరాబాద్ ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయినట్లు గుర్తించడం జరిగింది.ప్రస్తుతం ఇలాంటి కేసుతో సంభందం ఉన్న నిందితులను ఇల్లందు పోలీసులు గురువారం రిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు .

# రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవో లను తక్షణమే సవరించాలి.

**సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజే రమేష్.**

**26 వేల రూపాయలు గా కనీస వేతనం నిర్ణయం చేయాలి**

**అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ శర్ఫుద్దిన్ కి కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులను అందించిన సి ఐ టి యూ ప్రతినిధి బృందం.**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )– రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవో లను తక్షణమే సవరించాలని సి ఐ టి యూ ప్రతినిధి బృందం గురువారం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ శర్ఫుద్దిన్ కి కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులను అందించారు .ఈ సందర్భంగా సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గత జనవరి 29 న రాష్ట్ర ప్రభుత్వం 75 షెడ్యూల్ పరిశ్రమల లలో పని చేస్తున్న ఒక కోటి ఇరవై లక్షల మంది కార్మికులకు ఇచ్చిన కనీస వేతనం డ్రాఫ్ట్ పాత సీసాలో కొత్త సారా గా ఉన్నది తప్ప,మరే రకంగానూ కార్మికులకు ఉపయోగపడేది గా లేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 10 నుండి 30 వ తేదీ వరకు కనీస వేతనం డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని డిమాండ్ చేస్తూ సి ఐ టి యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో పెట్రోల్ బంక్,షాప్ ఎంప్లాయిస్,సెక్యూరిటీ సర్వీసెస్,ఆటోమొబైల్ ఇంజనీరింగ్,సినిమా ఇండస్ట్రీ,ప్రైవేట్ మోటార్ ట్రాన్స్పోర్ట్,ప్రైవేట్ విద్యా సంస్థలు,హాస్పిటల్స్,క్లినిక్లు,సిమెంట్ కాంక్రీట్,పైప్ వర్క్స్,హెూటల్స్ రెస్టారెంట్స్,కాలేజ్ హాస్టల్స్,డొమెస్టిక్ వర్కర్స్,ఆయిల్ మిల్స్,రైస్ మిల్స్ తదితర 20 షెడ్యూల్ పరిశ్రమల లలో పని చేస్తున్న కార్మికుల దగ్గర నుండి వ్యక్తి గత దరఖాస్తులను తీసుకుని,రాష్ట్ర ప్రభుత్వం కి తమ అభ్యంతరాలను తెలియ జేస్తూ,జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కి అందజేసామని అన్నారు.కార్మికులు తమకు పెరుగుతున్న ధరల ప్రకారం కనీస వేతనం రూ 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనం జీఓ లకు %ఎణూ% పాయింట్లు కలిపి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త జీవోలను డ్రాఫ్ట్ రూపం లో ఇచ్చిందని అన్నారు.డ్రాఫ్ట్ లో ఉన్న కనీస వేతనం చూస్తే కార్మికుల ప్రయోజనం కంటే,ప్రైవేట్ యాజమాన్యాల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని ఇచ్చినట్లుగా ఉన్నదని అన్నారు.కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పై కార్మికులు పెద్ద ఎత్తున ఆశలతో ఉన్నారని,కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల ఆశలకు అనుగుణంగా కనీస వేతనం జీవో లను ఇవ్వలేదని అన్నారు.కార్మికులను నుండి వచ్చిన అభ్యంతరాలను,అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే డ్రాఫ్ట్ జీవో లను మార్పు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు,డాక్టర్ ఆక్రైడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని యెడల 75 షెడ్యూల్ పరిశ్రమల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సి ద్ధమవ్వుతామని ఏ సి ఎల్ దృష్టికి తీసుకు వెళ్లారు.ఏ సి ఎల్ ని కలిసి కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులను అందించిన సి ఐ టి యూ జిల్లా ప్రతినిధి బృందం లో జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్,దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శి కె.సత్య,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు ఉన్నారు.ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని %ూజూ% షర్ఫుద్దిన్ హామీ ఇచ్చారు.

# ఆకాశవాణిలో సుజాత సేవలో అభినందనీయం

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )–ఆకాశవాణిలో ఇంజనీయర్ గా సుజాత అందించిన సేవలు అభినందనీయమని పలువురు ఆల్ ఇండియా రేడియో అధికారులు ప్రశంసించారు. కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో సీనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పదవి విరమణ చేస్తున్న ఆర్. సుజాతకు గురువారం ఉద్యోగ విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలం పాటు ఆల్ ఇండియా రేడియోలో ఇంజనీరింగ్ భాగంలో పలు ప్రాంతాల్లో పనిచేసి కొత్తగూడెంలో రిటైర్మెంట్ అవుతున్నారని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సుజాత అందించిన సేవలు మరువలేనివని అన్నారు. సాంకేతి కంగాఎలాంటి సమస్య ఎదురైన వెంటనే పరిష్కారం చూపించే వారిని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఆకాశవాణి అధికారులు బైరి శ్రీనివాసన్, ఇంజనీరింగ్ అధికారులు ఎన్ ఎస్ ఎన్. రెడ్డి, పి. ప్రభాకర్ రావు, ఎం. బాబు సింగ్, పి. ఆనందరావు, ఎం. సుమన్, పి. సుదర్శన్, బి. సుగ్రీవ, ఎం. కోటేశ్వరరావు, డి. విజయ్ కుమార్, కొలిపాక శంకరరావు, బొల్లవరపు ప్రసాద్, శనగ స్వామి, నరసయ్య, రేడియో జాకీలు తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ కమ్ టాక్స్ రద్దుపై ఐటీ శాఖ మంత్రి,సింగరేణి ఛైర్మెన్ కలిసిన ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో ఐ ఎన్ టి యూ సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పై ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,సింగరేణి సి %డ%ఎండి బలరాం నాయక్ ని కలవటం జరిగింది . అదేవిధంగా ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి ని కలవడం జరిగింది.సింగరేణి ఉద్యోగుల సమస్యలు ముఖ్యంగా కార్మికుల సొంత ఇంటి కల , పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ రద్దు , సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వంటి వాటిపై దృష్టి సారించాలని కోరారు . అంతే కాకుండా కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేసి సింగరేణి వ్యాప్తంగా నూతన ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయాలని కోరారు. వీటికి వారు సానుకూలంగా స్పందించి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను అత్యధిక ఉత్పత్తి సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేశారు . అదేవిధంగా ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు రాష్ట్ర మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గా నియమించుటకు సహకరించిన ప్రెసిడెంట్ సంజీవ రెడ్డి కి ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు నరసింహారెడ్డి , ధర్మపురి , కాంపల్లి సమ్మయ్య త్యాగరాజన్ , ఆల్బర్ట్ , గోపు కుమార్ స్వామి , చిలక రాజయ్య , భీముడు , క్రాంతి కుమార్ , బాలాజీ ,నాగేశ్వరరావు , కోటి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలి

**సంబంధించిన వివరాలను త్వరగా అందజేయాలి.**
**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)ః ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఏజెన్సీ గిరిజన గ్రామాలలో జరుగుతున్న పనుల పురోగతి వేగవంతం చేసి పనులు పెండింగ్ లేకుండా వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన ఐటీడీఏ కార్యాలయానికి అందజేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ డిఇలు, ఏఈలకు ఆదేశించారు.గురువారం నాడు ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంజనీరింగ్ ద్వారా వివిధ రకాలైన పనుల గురించి ముందుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం జిల్లా డిడి ట్రైబల్ వెల్ఫేర్ తో ఖమ్మం పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి అలాగే ఇంజనీరింగ్ సంబంధించిన ఇతర పనుల గురించి ఆయన సమీక్షించి, పాఠశాలల మరమ్మత్తుల కొరకు నిధులు ఇప్పటికే కేటాయించినందున సాధ్యమైనంత తొందరగా గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలలలో మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే వెంటనే చేయించాలని అన్నారు. మైనర్ రిపేర్సు ఇంకా వేరే పాఠశాలల్లో ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా పంపించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మంకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో డీఈలు ఏఈలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసి గిరిజన గ్రామాలలో స్మశాన వాటికలు, అంగన్వాడీ బిల్డింగులు, ఆశ్రమ పాఠశాల లు, జిపిఎస్ పాఠశాల గిరిజన గ్రామాలలో సైడ్ కాలువలు, సబ్ సెంటర్ల మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయించినందున వాటి యొక్క పనుల పురోగతి ఎంతవరకు పూర్తయినవి ,అలాగే సేవింగ్స్ నిధులతో పాఠశాలకు సంబంధించిన ఎక్స్ట్రా పనులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు సమర్పించి అనుమతి తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదులు, కరెంటు సంబంధించిన సమస్యలు ఉండకుండా ఫ్యాన్లు, లైట్లు, సమకూర్చాలని, పాఠశాలల్లో కరెంట్ బిల్లులు ఏమైనా పెండింగ్ లో ఉంటే కరెంట్ కట్ చేయకుండా చూడాలని, వేసవికాలం నడుస్తున్నందున విద్యార్థులకు కరెంటు లేకపోతే ఇబ్బందులు కలుగుతాయని అందుకు సంబంధిత ఏఈలు డీఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు అవసరమైన పనులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. మంచినీటి సమస్య ఉన్న చోట తప్పనిసరిగా ఆర్వో ప్లాంట్ లేదా హ్యాండ్ బోర్ వేయించాలని, అలాగే సబ్ సెంటర్లలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే తప్పనిసరిగా చేయించాలని, నిధులు మాత్రం వృధా కాకుండా చూడాలని అన్నారు. వచ్చేనెల 10వ తేదీ నాటికి ఇంజనీరింగ్ ద్వారా చేపట్టిన అన్ని పనులు పూర్తి కావాలని వాటికి సంబంధించిన బిల్లులు ఏప్రిల్ ఐదవ తేదీ నాటికి సమర్పించాలని, పనులు పూర్తి చేయకుండా అలాగే సంబంధించిన బిల్లులు సమర్పించని డీఈ లు,ఏఈలపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు మరియు డిఇలు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.